



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 45 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 23 అక్టోబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## రష్యా-ఉక్రెయిన్ వార్!



**సమస్య పరిష్కారానికి మోడీ సలహా ఇదే!**

రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం అవిరామంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య జోక్యం చేసుకుని సమస్యల పరిష్కారం మిగతా 2లో..

## యూఎస్‌లో దారుణం

**ఐదుగురిని కాల్చి చంపిన 15 ఏళ్ల బాలుడు!**



వాషింగ్టన్ : అమెరికాలో తుపాకీ కల్చర్ కి అలవాటుపడుతున్న టీనేజర్స్ సంఖ్య రోజు రోజుకీ పెరుగిపోతున్నట్లుంది. ఈ విషయానికి బలం చేకూరుస్తూ మిగతా 2లో..

## జార్ఖండ్‌లో టికెట్ల చిచ్చు

**కొత్త వారికి ప్రాధాన్యంపై సిట్టింగ్ ల రచ్చ..!**




జార్ఖండ్ : వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న జార్ఖండ్‌లో బీజేపీ టికెట్ల కేటాయింపు వ్యవహారం చిచ్చు రేపుతోంది. ఈసారి మిగతా 2లో..




# దీపం పథకం అమలు !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో కీలకమైన దీపం పథకానికి ముహూర్తం రెడీ అయింది. ఈ నెల 31న దీపావళిని పురస్కరించుకుని ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. మహిళలకు ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లను అందించే ఈ పథకంపై మహిళలు చాలానే ఆశలు పెట్టుకున్నారు. మహిళా ఓటు బ్యాంకును చీల్చడంలోనూ.. వైసీపీ ఓడించడం లోనూ ఈ పథకం కీలకంగా మారింది. ఎన్నికలకు ముందు చెప్పిన ఉచిత ఇసుక, నూతన మద్యం విధానాలను అమలు చేసిన సర్కారు.. ఇప్పుడు దీపంపై దృష్టి పెట్టింది. ప్రతి నాలుగు మాసాలకు ఒకటి చొప్పున ఈ సిలిండ్లను అందిస్తారు. ప్రస్తుతం అంచనాల ప్రకారం సర్కారుపై ఏటా 3 వేల కోట్ల రూపాయల భారం పడనుంది. ముందుగానే సిలిండర్ బుక్ చేసుకుని.. పూర్తి మొత్తం చెల్లించిన వారికి తర్వాత.. సబ్సిడీ నగదును వెనక్కి ఇవ్వనున్నా రు. దీనికి సంబంధించి అర్హులైన వారికి మాత్రమే రియింబర్స్‌మెంట్ జరుగుతుంది. అయితే.. ఇది కూడా ఇబ్బందులు పడేలా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఎందు కంటే.. ఎన్నికలకు ముందు మహిళలకు అందరికీ ఈ పథకం వర్తింప చేస్తామని స్వయంగా చంద్రబాబు చెప్పారు.దీనిపై దాదాపు 80 శాతం మంది మహిళలు ఆశలు పెట్టుకున్నారు. కానీ, ఇప్పుడు వేస్తున్న అం చనా ప్రకారం.. అర్హతల బ్రేకుల ప్రకారం.. 35 శాతం మంది మహిళలకు మాత్రమే ఈ పథకం అందనుం ది. దీంతో మహిళల్లో వ్యతిరేకత వచ్చే అవకాశం కనిపిస్తోందన్నది పరిశీలకుల మాట. అసలు గ్యాస్ పథకాన్ని అమలు చేసేందుకు ఏప్రాతిపదికలు తీసుకున్నారు? అర్హులను ఎలా ఎంపిక చేస్తారు? అనేది ఇప్పటి వరకు సర్కారు చెప్పలేదు. దీనిని బట్టి.. కేంద్ర ప్రభుత్వం అమలు మిగతా 2లో..

### పదిహేను రోజులలో అమిత్ షాతో

# రెండు భేటీలు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

బీజేపీలో కేంద్రంలో అత్యంత బలమైన శక్తివంతమైన నాయకుడు ఎవరు అంటే ఠక్కున చెప్పే పేరు అమిత్ షా. ఆయన కేంద్ర హోంమంత్రి. మోడీ అమిత్ షా ఒక సక్సెస్ ఫుల్ జోడీ. కేంద్ర మంత్రిగా అమిత్ షా వ్యూహరచనా చతురుడు అని చెప్పాలి. ఆయన బీజేపీ మిత్రులతో సాన్నిహిత్యాన్ని కొనసాగించడమే కాకుండా వారి విషయంలో ఎప్పటికప్పుడు భేటీలు అవుతూ బంధాలను బలోపేతం మిగతా 2లో..

# జనంలోకి జగన్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలకు క్షీణించాయని వైసిపి పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తోంది. తాజాగా వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో టిడిపి వేధింపులు పెరిగిపోయాయని, ముఖ్యంగా మహిళలపై అఘాయిత్యాలు, దాడులు పెరిగిపోయాయని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గుంటూరు, వైఎస్సార్ కడప జిల్లాలలో వైఎస్ జగన్ పర్యటన రాష్ట్రంలో జరుగుతున్న దారుణాల విషయంలో స్పందించిన జగన్ స్వయంగా బాధితులను కలిసి వారికి అండగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే తాజాగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రేపు ప్రజాక్షేత్రంలోకి మిగతా 2లో..

# ఫ్రీ బస్ సర్వీస్ స్టార్ట్




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు హామీ ఒకటి. రాష్ట్రంలో ప్రతీ రోజూ 20 లక్షల మంది మహిళలు ప్రయాణం చేస్తుండటంతో.. ఈ హామీ ఫుల్ సక్సెస్ అయ్యింది! ఈ క్రమంలో త్వరలో ఈ హామీని అమలు చేయనున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో వైజాగ్ లో ఉచిత బస్సు సేవలు ప్రారంభమయ్యాయి. అవును... ఏపీలో మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు హామీని త్వరలో కూటమి ప్రభుత్వం నెరవేర్చనుందని అంటున్నారు. ఈలోపు ఆసక్తికర పరిణామం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... వైజాగ్ లోని ఐటీ ఉద్యోగులకు మిగతా 2లో..

### చిలకలూరిపేట చిన్నమ్మకు

# వైసీపీ షాక్ !



**చిలకలూరిపేట, విశ్వంవాయిస్ న్యూస్ :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అతి తక్కువ టైంలో బాగా ఫేమస్ అయిన వ్యక్తి ఆమె. కంటెంట్ తో కంటే కటౌట్ తో కొట్టడం ఆమె నైజం. పార్టీ అధినేత దృష్టిలో పడాలని ఎప్పుడూ తాపత్రయం. జిల్లాలో ఉన్నసీనియర్లందరు నేనే బాస్ అనే రేంజ్ లో బిల్డప్.. అనుకోకుండా వచ్చిన మంత్రి పదవి. ఇకేముంది రెండు తెలుగు రాష్ట్రాల సోషల్ మీడియా మోత మోగింది. రీల్స్, పిక్స్ తో ప్రచారం పీక్స్ లోకి వెళ్లింది. కానీ కాలం పగబట్టేసింది. ఎంత త్వరగా లేపిందో అంతే త్వరగా భారీ ఓటమిని రుచిచూపించింది. విడదల రజిని.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒక స్టార్ రేంజ్ లో ఎదిగిన వ్యక్తి.. అధినేత ఆశిస్సులు.. నంబర్ 2 ప్రోత్సాహం కలగలిపి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రిగా అతి తక్కువ రాజకీయ అనుభవంతో బాధ్యతలు చేపట్టారు. నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రం ఎక్కడికి వెళ్లినా ఫ్యాన్ బేస్ పెంచుకున్నారు. బీసీ మహిళా అని మిగతా 2లో..



# టార్గెట్ వైసీపీ!

## చంద్రబాబు 'మిషన్ 2.0' స్టార్ట్ !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

రాజకీయాలన్నాక.. రాజకీయాలే. శత్రుశేషాన్ని మిగలాలని ఏ పార్టీ కూడా కోరుకోదు. ఎంత బలహీన పడితే .. అంత మంచిదని భావిస్తుంది. అందుకే.. వైసీపీ హయాంలోనూ టీడీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా లేకుం డా చేయాలని అప్పటి ముఖ్యమంత్రిగా జగన్ ఆలోచన చేశారని అంటారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలను లాగేసుకున్నారని కూడా చెబుతారు. ఇక, 2017-18 మధ్య వైసీపీ నుంచి ఎమ్మెల్యేలను తీసుకున్న చంద్రబాబు.. తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఎందుకంటే.. టీడీపీ ఎమ్మెల్యేలు తమవైపు చూస్తున్నారంటూ మిగతా 2లో..

### వైసీపీ దిశ యాప్ విమర్శలకు

## హోంమంత్రి అనిత కౌంటర్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో మహిళలు, చిన్నారులపై పెరుగుతున్న అఘాయిత్యాల విషయంలో కూటమి ప్రభుత్వం తీవ్ర విమర్శల ఎదుర్కొంటోంది. ముఖ్యంగా వైసీపీ హయాంలో తీసుకొచ్చిన మిగతా 2లో..



**ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తోంది** 4

# జగన్‌తో రాజీ లేదంటున్న చెల్లెమ్మ ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

వైసీపీ అధినేత వైఎ జగన్ ఆయన సోదరి ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మధ్య ఆస్తి వివాదాలకు సంబంధించి రాజీ కుదిరింది అన్న వార్తలు అయితే ప్రస్తుతం ప్రచారంలో ఉన్నాయి. ఇరు వైపుల నుంచి రాయబారం నడిపి ఒక సూత్రప్రాయమైన అంగీకారాన్ని కుదిరించారు అని అంటున్నారు. దాంతో వైసీపీ అధినేత ఒకటికి రెండు మెట్లు దిగి వచ్చారని కూడా చెబుతున్నారు. మొత్తానికి ఆస్తుల వివాదం ఒక కొలిక్కి వచ్చిందన్న వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. బెంగళూరులోని జగన్ నివాసంలోనే దీని మీద డిస్కషన్లు పూర్తి అయ్యాయని కూడా చెబుతున్నారు. ఒక విధంగా చూస్తే ఇది వైసీపీకి హ్యాపీ లాంటి న్యూస్ అని కూడా అంతా అనుకున్నారు. అయితే ఈ రాజీ వార్తలు బయటకు వచ్చి గంటలు గడవకముందే మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## రష్యా-ఉక్రెయిన్ వార్!

దిశగా చర్యలు తీసుకునేవారు కరువయ్యారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో ఇరు దేశాలతో సన్నిహిత సంబంధాలున్న భారత్ ఈ విషయంలో కీలక భూమిక పోషించబోతున్నట్లు తెలుస్తోంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధం ముగింపు లేనట్లుగా కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో ఇరుదేశాలూ ప్రాణ, ఆస్థి నష్టాలు చవిచూస్తున్నాయి. అయితే ఉక్రెయిన్ బయటకు చెప్పుకుంటుంది.. రష్యా చెప్పుకోవడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు రష్యా వెళ్లిన మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోడీ రష్యాలోని కజాన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా మోడీకి సాదర స్వాగతం లభించింది. ఈ సందర్భంగా మోడీ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో ఆయా ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ విషయాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఇందులో భాగంగా... బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సమావేశం కోసం అందమైన కజాన్ నగరాన్ని సందర్శించినందుకు సంతోషిస్తున్నట్లు తెలిపిన ప్రధాని మోడీ... రష్యాతో భారతదేశానికి చారిత్రాత్మక సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా... రష్యా-ఉక్రెయిన్ వివాదాన్ని ఉటంకిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... వివాదాలకు శాంతియుత పరిష్కారాలను భారత్ విశ్వసిస్తుందని.. చర్చలతో అన్ని సమస్యలూ పరిష్కారం అవుతాయనేది తమ వైఖరి అని మోడీ అన్నారు. ఈ సందర్భంగా బ్రిక్స్ లో చేరతామనే ఇతర దేశాల కోరికతో కూటమి సక్సెస్ అవ్వడంపై సభ్యదేశాలకు శుభాకాంక్షలు చెప్పారు. కాగా.. "బ్రిక్స్" కూటమి 16వ శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైంది. ఇందులో మోడీ, చైనా ప్రెసిడెంట్ జిన్ పింగ్ తో పాటు ఇతర నేతలు పాల్గొంటారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికాతో ఏర్పాటైన ఈ కూటమిని విస్తరించి.. ఈజిప్ట్, ఇరాన్, సౌదీ అరేబియా, ఇథియోపియా, యూఏఈ లకు సభ్యత్వం ఇచ్చారు. ఇలా కూటమిని విస్తరించిన తర్వాత జరుగుతున్న తొలి శిఖరాగ్ర సదస్సు ఇది!

## యూఎస్‌లో దారుణం

ఇటీవల టీనేజర్స్ తుపాకీ కాల్పులకు పాల్పడిన ఘటనలు వరుసగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఇంట్లో ఉన్న ఐదుగురిని కాల్చిన 15 ఏళ్ల బాలుడి వ్యవహారం తెరపైకి వచ్చింది. అవును... గత కొంతకాలంగా అమెరికాలో గన్ కల్చర్ పై తీవ్ర చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. పైగా ఇటీవల టీనేజర్స్, స్కూల్లో చదువుకునే పిల్లలు సైతం గన్ కల్చర్ కి అలవాటుపడుతున్నారనే చర్చ జరుగుతుంది. ఈ సమయంలో... వాషింగ్టన్ రాష్ట్రంలోని సీటెల్ సమీపంలోని ఓ ఇంట్లో దారుణం జరిగిపోయింది! ఇందులో భాగంగా.. ఆ ఇంట్లోని ఐదుగురు వ్యక్తుల ప్రాణాలను బలిగొన్నాడు ఓ బాలుడు. దీంతో... ఈ ఘోరమైన కాల్పుల ఘటనకు సంబంధించిన 15 ఏళ్ల బాలుడిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సియాటిల్ కు తూర్పున ఉన్న ఫాల్ సిటీలో సోమవారం తెల్లవారు జామున ఈ కాల్పులు జరిగినట్లు చెబుతున్నారు. ఈ విషయాలపై కింగ్ కౌంటీ హెరీఫ్ కార్యాలయ ప్రతినిధి మైక్ మెల్లిస్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న అనంతరం అధికారులు ఆ నివాసానికి చేరుకున్నారని.. లోనికి ప్రవేశించినప్పుడు ఐదు మృతదేహాలను కనుగొన్నారని తెలిపారు. వారిలో ఇద్దరు పెద్దలు, ముగ్గురు యువకులు ఉన్నట్లు చెప్పారు. ఇదే సమయంలో.. ఈ కాల్పుల్లో గాయపడిన మరొక వ్యక్తిని ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన ఓ నిందితుడిని అరెస్ట్ చేశారు. ఇతడు మైనర్ కావడంతో కింగ్ కౌంటీ లోని బాల్య నిర్భంధ కేంద్రంలో ఉంచినట్లు చెబుతున్నారు. కాగా... అగ్రరాజ్యం అమెరికాలో ఇటీవల తుపాకీ కాల్పులకు పాల్పడుతున్న టీనెజర్స్ వ్యవహారం తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల జార్జియాలోని ఓ హైస్కూల్ లో 14 ఏళ్ల బాలుడు.. ఇద్దరు విద్యార్థులు, ఇద్దరు టీచర్స్ ని కాల్చి చంపిన సంగతి తెలిసిందే. దీంతో.. అతడిపై హత్య కేసు నమోదైంది. ఈ క్రమంలో తాజాగా ఇంట్లో ఉన్న ఐదుగురిని కాలిచంపి, మరో వ్యక్తిని తీవ్రంగా గాయపరిచిన ఘటనలో 15 ఏళ్ల యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## జార్ఖండ్‌లో టికెట్ల చిచ్చు

ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని పట్టుదలగా ఉన్న కాషాయ పార్టీని సొంత పార్టీ నేతలే చికాకు పెడుతున్నారు. ముఖ్యంగా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వడంపై సొంత పార్టీ సిట్టింగ్ లు, ఆశావహులు మండిపడుతున్నారు. బీజేపీ తాజాగా విడుదల చేసిన టికెట్ల జాబితా వివాదానికి కారణమైంది. తాజాగా బీజేపీలోకి అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యేతో పాటు మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు చేరారు. వీరందరికీ టికెట్లు దక్కాయి. ఇందులో మాజీ సీఎం చంపై సోరెన్ తో పాటు ఆయన కుమారుడు బాబూలాల్ సోరెన్, లోబిన్ హెంబ్రోమ్, గంగా నారాయణ్, మంజూదేవి, గీత కోరా, సీతా సోరెన్, రామచంద్ర వంశీ తదితర నేతలు ఉన్నారు. వీరందరికీ బీజేపీ టికెట్లు కేటాయించడంతో ఆయా సీట్లలో టికెట్లు ఆశించిన వారంతా ఇప్పుడు నిరాశలో ఉన్నారు. జార?ండ్ అసెంబ్లీకి వచ్చే నెల 13, 20 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. మొత్తం 81 సీట్లున్న జార?ండ్ అసెంబ్లీకి జరుగుతున్న ఈ ఎన్నికల్లో అధికార ఇండియా కూటమికీ, విపక్ష ఎన్డీయే కూటమికీ మధ్య గట్టి పోరు జరుగుతోంది. ఇలాంటి సమయంలో అధికార కూటమిలో పార్టీలకు చెందిన నేతల్ని లాక్కోవడం ద్వారా ఈసారి ఎలాగైనా గెలవాలని బీజేపీ కోరుకుంటోంది. అదే సమయంలో సొంత పార్టీలో ఎదురవుతున్న అసంతృప్తిని పట్టించుకోవడం లేదని తెలుస్తోంది.

## రెండు భేటీలు

చేసుకుంటూంటారు. ఇక తెలుగుదేశం విషయానికి వస్తే 2014 నుంచి 2018 దాకా కొనసాగిన బంధం అప్పట్లో తెగిపోయింది. ఆ మధ్యలోకి జగన్ వచ్చి చేరారు. ఫలితంగా 2019లో ఘోర పరాజయం కూడా టీడీపీని పలకరించింది. 2024 ఎన్నికల్లో మాత్రం ఆ తప్పు చేయకుండా టీడీపీ ముందే జాగ్రత్త పడింది. బీజేపీతో పొత్తుని కొనసాగించడం వల్ల కలిగిన గరిష్ట లాభం ఏమిటో కూడా తెలుసుకుంది. ఇక జమిలి ఎన్నికలు వచ్చినా లేదా షెడ్యూల్ ప్రకారమే 2029లో ఎన్నికలు వచ్చినా కూడా బీజేపీతో కలసే ఎన్నికలకు వెళ్లాలన్నది తెలుగుదేశం విధానంగా మారింది. ఇవన్నీ పక్కన పెడితే ఈ నెల మొదటి వారం అంటే 7న ఢిల్లీ వెళ్ళిన చంద్రబాబు రెండు రోజుల పాటు అక్కడ బిజీగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన అమిత్ షాతో సుదీర్ఘ భేటీ వేశారు. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాల మీద చర్చతో పాటు రాజకీయాల గురించి కూడా చర్చలు జరిగే ఉంటాయని అంటున్నారు. పైగా టీడీపీ ఎన్డీయే కూటమిలో అతి ముఖ్య భాగస్వామి కావడంతో బీజేపీ కూడా టీడీపీ చెప్పేది వింటుంది అని అంటున్నారు. చంద్రబాబు ఏపీలో కూటమి మరింత బలంగా నిలిచేందుకు అవసరమైన సలహా సూచనలు చెబుతూనే విపక్ష వైసీపీ విషయంలోనూ అమిత్ షాతో చర్చించి ఉంటారని అంటున్నారు. జగన్ టార్గెట్ గా ఏపీలో పాలిటిక్స్ చేస్తున్న టీడీపీకి కేంద్రం అండ కావాలని అంటున్నారు. ఆ మేరకే చర్చించి ఉంటారని కూడా చెబుతున్నారు. ఇక సీన్ కట్ చేస్తే మంత్రి నారా లోకేష్ ఢిల్లీ టూర్ పెట్టుకున్నారు. ఆయన కూడా పలువురు కేంద్ర మంత్రులను కలిసారు. వీటన్నిటికంటే విశేషం ఏంటి అంటే కేంద్ర మంత్రి అమిత్ షాని కలవడం. ఆయనతో లోకేష్ గంటన్నర పాటు సమావేశం జరపడం. గతంలో లోకేష్ అమిత్ షాను కలిశారు కానీ మంత్రిగా కాదు. చంద్రబాబు అరెస్ట్ అయి జైలులో ఉన్నపుడు ఆయన కేంద్ర మంత్రిని కలిసారు. ఈసారి అలా కాదు కూటమిలో ముఖ్య మిత్రపక్షం అయిన టీడీపీ భావి నేతగా. ఏపీలో పవర్ ఫుల్ లీడర్ వారసుడిగా రైజింగ్ పొలిటీషియన్ గా ఉన్న నార లోకేష్ అమిత్ షాను కలవడం అంటే దానిని విశేషంగా చూస్తున్నారు. ఈ సందర్భంగా కూడా కచ్చితంగా రాజకీయ చర్చలు జరిగి ఉంటాయని అంటున్నారు. ఏపీలో గత అయిదేళ్ళ వైసీపీ హయాంలో వ్యవస్థలను ఎలా ఇబ్బంది పెట్టారో నాశనం చేశారో లోకేష్ వివరించారని ప్రచారం సాగింది. ఇక బీజేపీ టీడీపీల ఉమ్మడి శత్రువుగా జగన్ ని చేసినట్లు అయితేనే ఏపీలో వైసీపీని పూర్తి స్థాయిలో అడ్డుకోవడం జరుగుతుందని అంటున్నారు. బీజేపీ అయితే ఈ రోజుకీ టీడీపీ జనసేనలనే పూర్తిగా నమ్ముకుంది. కానీ రాజకీయాలు ఎపుడూ ఒకేలా ఉండవు. రేపటి రోజు పరిణామాలు ఎలా ఉంటాయో కూడా ఎవరూ ఊహించలేరు. దాంతో పాటు వైసీపీ బీజేపీ గతంలో పరోక్ష చెలిమిని నడిపారు. బీజేపీ తన పొలిటికల్ స్ట్రాటజీ కే టాప్ ప్రయారిటీ ఇస్తుంది. దాంతో టీడీపీ బీజేపీకి ఉమ్మడి శత్రువుగా జగన్ ని ఎంతవరకూ ఉంచగలిగారు అన్న దానిని అంచనా వేయాలీ అంటే రాబోయే రోజులలో చోటు చేసుకోబోయే పరిణామాలే దానిని చెబుతాయని అంటున్నారు. జగన్ ఇండియా కూటమి వైపే అని పూర్తిగా ఎస్టాబ్లిష్ చేయగలిగితే బీజేపీ నుంచి గట్టి ముప్పే వైసీపీకి ఉంటునని కూడా అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## జనంలోకి జగన్

వెళ్ళనున్నారు. రెండు జిల్లాలలో పర్యటించనున్న జగన్ పర్యటనకు షెడ్యూల్ విడుదలైంది. అత్యాచార, హత్య సంఘటనలు జరిగిన గుంటూరు జిల్లాలోనూ, వైఎస్ఆర్ కడప జిల్లాలోనూ రేపు వైయస్ జగన్ పర్యటించనున్నట్టు వైఎస్ఆర్సిపి వర్గాలు వెల్లడించాయి. గుంటూరు జిల్లాలో బాధిత యువతి కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్ ఈ మేరకు జగన్ పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు తాడేపల్లి నుండి మొదట గుంటూరు జిల్లాకు రోడ్డు మార్గంలో ప్రయాణించి జగన్ అక్కడ గుంటూరు జిల్లా తెనాలిలో ఇటీవల టిడిపి కార్యకర్త, రౌడీషీటర్ దౌర్జన్యం చేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన యువతి కుటుంబ సభ్యులను జగన్ కలిసి వారికి భరోసా కల్పించనున్నారు. బద్వేలు హత్యాచార బాలిక కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్ పార్టీ తరపున బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం కూడా అందించడానికి జగన్ సిద్ధంగా ఉన్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇక ఆపై జగన్ గుంటూరు జిల్లాలో యువతి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ప్రత్యేక విమానం ద్వారా వైయస్సార్ కడప జిల్లాకు చేరుకుని కడప విమానాశ్రయం నుంచి నేరుగా బద్వేలులో అత్యాచారం జరిగి, హత్యకు గురైన బాధిత బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. రేపు పులివెందులలో జగన్ బద్వేలు లో అత్యాచారానికి గురై హత్య గావించబడిన బాలిక కుటుంబాన్ని రేపు మధ్యాహ్నం జగన్ పరామర్శించి వారికి భరోసా ఇవ్వనున్నారు. ఆపై అక్కడ నుంచి నేరుగా తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో జగన్ పర్యటించనున్నారు ఈ మేరకు జగన్ పర్యటనకు సంబంధించి వైసీపీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

## ఫ్రీ బస్ సర్వీస్ స్టార్ట్

ఉచిత బస్సు సేవలను ప్రారంభించారు. ఈ మేరకు ఏపీఎస్ ఆర్టీసీ రుషికొండ ఐటీ హిల్స్ కు నాలుగు కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించింది. ఈ మేరకు మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్, వైజాగ్ ఎంపీ శ్రీభరత్ లు ఇన్ఫోసిస్ ప్రాంగణంలో పూజలు చేసి, ఈ బస్సు సర్వీసులను ప్రారంభించారు. విశాఖలో ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ సేవలను ఉచితంగా వినియోగించుకొవచ్చు. ఇక ఈ బస్సులు ప్రతీరోజు ఉదయం 8 గంటలకు గజువాక, పెందుర్తి, కూర్మన్నపాలెం, విజయనగరం నుంచి బయలుదేరి రుషికొండ ఐటీ హిల్స్ కు చేరుకుంటాయి. ఇక.. సాయంత్రం 5:50 గంటలకు ఐటీ పార్క్ నుంచి తిరిగి బయలుదేరుతాయి. ఈ నాలుగు బస్సులే కాకుండా.. ద్వారకా, గాజువాకల నుంచి మరో రెండు సర్వీసులు ప్రారంభమవుతాయని అంటున్నారు. ఈ సందర్భంగా స్పందించిన గంటా శ్రీనివాస్ రావు... రానున్న రోజుల్లో విశాఖపట్నంలో మరిన్ని ఐటీ సంస్థలు తమ క్యాంపస్ లను ప్రారంభించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ ఆఫీసును ఎంపీతో కలిసి తనిఖీ చేశారు. ఈ ఆర్టీసీ బస్సుల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ నేపథ్యంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఇచ్చిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత హామీ పథకాన్ని ప్రారంభించనున్నారని తెలుస్తోంది. ఈ ఉచిత సర్వీసులపై ఐటీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి థాంక్స్ చెబుతున్నారు!

## దీపం పథకం అమలు !

చేస్తున్న దీపం పథకం కింద.. రాష్ట్రంలో లబ్ధిదారులుగా ఉన్న వారికి మాత్రమే ఈ పథకం వర్తింప చేసే ఆలోచన లో ఉన్నట్టు సమాచారం. వారి సంఖ్య 25 శాతం మాత్రమే ఉంది. అది కూడా.. ముందుగానే ప్రజలు సొమ్ము చెల్లించాలి. కాబట్టి.. ఇవన్నీ.. మహిళా మణులకు ఒకింత నిరాస కలిగించేవే. కాబట్టి.. ఇసుక, మద్యం మాదిరిగా దీపం పథకం కూడా సెగ పెట్టుకుండా సర్కారు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలి.

చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్ట్ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు!

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో జెట్ స్పీడ్ లో దూసుకుపోతుంది ఎన్డీయే కూటమి ప్రభుత్వం. అమరావతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ సిటీగా రూపుదిద్దాలనుకుంటున్న సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా అన్ని విధాలుగా అమరావతి నిర్మాణానికి సహాయ సహకారాలు అందుతున్నాయి. అమరావతి నిర్మాణం కోసం వివిధ బ్యాంకులు,సంస్థలు తమ సహకారం అందించేందుకు సానుకూలత వ్యక్తం చేస్తున్నాయి. అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు తాజాగా అమరావతి నిర్మాణం విషయంలో మరో కీలక అడుగు పడింది. అమరావతి నిర్మాణం కోసం ఏపీసీఆర్డీయేకు 11 వేల కోట్ల రుణం మంజూరుకు హడ్కో అంగీకారం తెలిపింది. ఇప్పటికే గత శనివారం అమరావతి పునఃనిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. రాజధానిలో భవనాలు,ఇతర మౌళిక వసతుల కల్పనకు సంబంధించి నిర్దేశిత గడువును పెట్టుకుని ముందుకు వెళ్తున్న ప్రభుత్వానికి హడ్కో కూడా శుభవార్త చెప్పింది. "ఆమ్రపాలి పవన్ పేషీకి కాదు..! అందుకేనా చంద్రబాబు ఆలస్యం..?" 11 వేల కోట్లు రుణం ఇచ్చేందుకు హడ్కో గ్రీన్ సిగ్నల్ రాజధాని నిర్మాణానికి ఏపీసీఆర్డీఏకు 11 వేల కోట్లు రుణం ఇవ్వనున్నామని సుముఖతను వ్యక్తం చేసింది హడ్కో . రాజధాని నిర్మాణంలో మొదటి విడత పనుల పూర్తికి 26 వేల కోట్లు ఖర్చవుతుందని ఏపీ ప్రభుత్వం అంచనా వేసింది. ఈ నిధుల సమీకరణ కోసం కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే ప్రపంచ బ్యాంకు,ఆసియా డెవలప్ మెంట్ బ్యాంకు కలిసి 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకారం తలిపై. హడ్కో అధికారులకు రాజధాని అమరావతి ప్లాన్ వివరించిన మంత్రి ఇక మిగిలిన 11 వేల కోట్ల నిధుల మంజూరుకు హడ్కో అంగీకారం తెలిపింది. నిన్న న్యూఢిల్లీలో పర్యటించిన మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ,ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ హడ్కో అధికారులతో సమావేశమై ఈ మేరకు చర్చలు జరిపారు. అమరావతి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ ఆలోచనను హడ్కో అధికారులకు పూర్తి స్థాయిలో మంత్రి నారాయణ వివరించారు. 26 వేల కోట్లతో మొదటి దశ అమరావతి నిర్మాణం ప్రభుత్వ ప్రతిపాదనలకు సంతృప్తి చెందిన హడ్కో సీఈవో అమరావతి నిర్మాణం కోసం ఏపీసీఆర్డీయేకు 11 వేల కోట్ల రుణం మంజూరుకు అంగీకారం తెలిపారు. ఇక ఈ నిధులు కూడా విడుదలైతే అమరావతి నిర్మాణంలో మొదటి దశ వేగంగా పూర్తి అవుతుందని అంచనా.

## వైసీపీ షాక్ !

చెప్పుకుంటూనే జిల్లాలో ఉన్న అగ్ర నాయకత్వాన్ని మానవత్వం కూడా లేకుండా తొక్కి పడేశారని సమాచారం. ఇక నమ్మించి గెలిపించిన చిలకలూరిపేట ప్రజానీకాన్ని పీల్చిపిప్పి చేసింది ఆమె కార్యాలయం. ఆమె గురించి ఒక్క మాట వ్యతిరేకంగా మాట్లాడితే చాలు... ఇష్టానుసారం సోషల్ మీడియాలో విరుచుకుపడిన వర్గం ఒకటైతే.. చెప్పిన పని చేయకపోయినా... వాటాలు పంపకపోయినా పోలీసులతో కొట్టించిన పీఏల వర్గం మరొకటి. **కలిసొచ్చిన సీటుపైనే కన్ను :** పల్నాడు జిల్లా చిలకలూరిపేట రాజకీయాలు 2017 నుంచి చాలా మారిపోయాయి. అప్పటి వరకు పేటలో రాజకీయం అంటే రెండే పేర్లు వినిపించేవి. ఒకటి పత్తిపాటి పుల్లారావు, మరోటి మర్రి రాజశేఖర్. ఇద్దరూ బలమైన నాయకులే, దశాబ్దాల నుంచి రాజకీయం చేస్తున్నవారే. అయితే రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే ముందుగా రజిని.. నాటి మంత్రి పత్తిపాటి పుల్లారావు తో సఖ్యతగా ఉంటూ తెలుగుదేశం అధినాయకత్వం దృష్టిలో పడింది. మహానాడు వేదికగా జగన్ పై నిప్పులు చెరిగింది. 2019 కి వచ్చే సరికి సీన్ రివర్స్ అయింది. చిలకలూరిపేట ఎమ్మెల్యే సీటు కోసం వైసీపీలో చేరారు. అప్పటి వరకు ఇన్చార్జ్ గా, జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మర్రి రాజశేఖర్ ను టార్గెట్ చేయడం ప్రారంభించారు. గెలిచేంత వరకు నాన్న నాన్న అంటూ తిరిగి.. గెలిచిన తర్వాత నా ఇష్టం అనడం ప్రారంభించారు. పార్టీలో అగ్రనాయకత్వం సహకారంతో మంత్రి వర్గ విస్తరణలో అనూహ్యంగా వైద్యారోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే అప్పటికే నియోజకవర్గంలో పార్టీ రెండు గా చీలిపోయింది. మర్రి వర్గం, రజిని వర్గంగా అంతర్గత కుమ్ములాట అధిష్టానం వద్దకు వెళ్లినా.. పార్టీ పెద్దలు రజిని వైపై స్టాండ్ తీసుకున్నారు. ఒకవైపు నియోజకవర్గంలో విపరీతంగా పెరిగిపోయిన వ్యతిరేకతను ముందే పసిగట్టిన రజిని.. జగన్ ను అడిగి మరి మకాం గుంటూరుకు మార్చుకుంది. అయితే అక్కడ కూడా ఘోర పరాభవం తప్పలేదు. 50వేల మెజార్టీతో తొలిసారి పోటీ చేసిన గల్లా మాధవి గెలుపొందారు. తాజాగా విడదల రజిని తన అభిప్రాయం మార్చుకున్నారు. అదృష్టం కలిసివచ్చిన చిలకలూరిపేటకే ఇన్చార్జ్ గా వెళ్లాలని భావించారు. రజిని అడగటం, జగన్ కాదనంటూ చరిత్రలోనే లేదు. దీపావళి లోపు తనను చిలకలూరిపేట ఇన్చార్జ్ గా ప్రకటించే అవకాశం ఉందనే సమాచారాన్ని నియోజకవర్గానికి అందించింది. ఈ సమయంలోనే చిలకలూరిపేట వైసీపీ క్యాడర్ అలర్ట్ అయింది. పార్టీ కోసం ఎప్పటి నుంచో కష్టపడుతూ పెద్దతలకాయగా ఉన్న మర్రి రాజశేఖర్ ను పేట ఇన్చార్జ్ గా నియమించాలనే డిమాండ్ ను సోషల్ మీడియా వేదికగా బయటపెట్టారు.

**ఒకే వేదికపై పుల్లారావు, మర్రి రాజశేఖర్ :** 20 ఏళ్లుగా రాజకీయ ప్రత్యర్ధులుగా ఉన్న పత్తిపాటి పుల్లారావు, మర్రి రాజశేఖర్ ఒకే వేదికపై కనిపించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరిగిన పరేడ్ కు.. చిలకలూరిపేట ఎమ్మెల్యే హోదాలో పుల్లారావు, ఎమ్మెల్సీ హోదాలో మర్రి రాజశేఖర్ హాజరయ్యారు. ఇద్దరూ హూందా రాజకీయాలు చేసే ధోరణి కలవారే. అయితే మరోసారి రజిని చిలకలూరిపేట రాబోతుందన్న వార్తల నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలు అలర్ట్ అయినట్లు కనిపిస్తుంది. మరో వైపు చిలకలూరిపేట వైసీపీ శ్రేణులకు కూడా రజిని ఇన్చార్జ్ గా రావడం ఇష్టం లేదని తెలుస్తోంది. ఇప్పటికే గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు ఇన్చార్జ్ గా ఉన్నారు. ఎన్నికల అనంతరం ఆయన నియోజకవర్గ మొహం చూసింది లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ క్షణమైన తన మేయర్ పదవి పోయే అవకాశం ఉందని భావించిన కావటి మనోహర్ చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. అయితే జనసేన నేతలు మాత్రం ఆయన్ను వదిలేది లేదని, గతంలో పవన్ కల్యాణ్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పుడు వచ్చి ఏం చేద్దాం అని..

విడదల రజినితో పాటు, ఆమె మరిది, పీఏల పైన ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని పసుమర్రు, యడవల్లి, బోయపాలెం గ్రామాలతో పాటు అనేక గ్రామాల్లో వ్యాపారాలు చేసుకునే వారిని ఇబ్బంది పెట్టారనే ఆరోపణలతో రజిని వర్గంపై కేసులు నమోదయ్యాయి. ఇంకా రజిని వర్గం అని చెప్పుకుంటే రానున్న రోజుల్లో తీవ్ర ఇబ్బందులు పడాలని వైసీపీ శ్రేణులు భావిస్తున్నారు. నాడు జరగని పనులు నేడు ఎంపీ లావు కృష్ణదేవరాయలు చేత చేపించుకుంటున్నామని..ఇప్పుడు మళ్లీ నియోజకవర్గానికి వచ్చి రాజకీయ చిచ్చు పెట్టవద్దని కోరుకుంటున్నారు పేట ప్రజలు.

## టార్గెట్ వైసీపీ !

ఉమ్మడి ఏపీలో రాజ్‌భవన్ వద్ద.. నాటి విపక్ష నాయకుడు జగన్ చెప్పడమే కారణం. కాబట్టి.. ఎవరైనా శత్రుపక్షాన్ని నిర్వీర్యం చేయాలనే కోరు కుంటారు. ఇది తప్పు కూడా కాదు. అయితే.. నియంతృత్వ దేశాల్లో నేరుగా దాడులు ఉంటాయి. ప్రజాస్వామ్య దేశాల్లో ఎన్నికల రూపంలో ఉంటాయి. ఇక, ఇప్పుడు కూటమి పార్టీలు కూడా.. వైసీపీని టార్గెట్ చేసుకున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఇప్పుడు మిషన్ 2.0ను అమలు చేస్తున్నారన్నది రాజకీయ పరిశీలకుల మాట. మిషన్ 1.0 లో వైసీపీ నేతలపై కేసులు పెట్టారు. కొన్నేళ్ల కిందటి కేసులను కూడా తిరగదోడారు. ఎవరెవరికి భాగస్వా మ్యం ఉందో తేల్చుకున్నారు. వారందరి పేర్లను నమోదు చేసుకున్నారు. ఇక.. క్షేత్రస్థాయిలో తమ్ముళ్లు రెచ్చిపోయినా.. అధినాయకులు మౌనంగా ఉన్నారు. ఇంతలో జగన్ ఢిల్లీ వెళ్లి యాగీ చేసేసరికి మిషన్ 1.0ను పక్కన పెట్టారు. ఇక, ఇప్పుడు మిషన్ 2.0 తెరమీదికి వచ్చింది. ఇది పక్కాగా అమలు చేస్తున్నారు. ఎక్కడా ఆరోపణలు లేవు. ఎక్కడా డొంకతిరుగుడు కూడా లేదు. కేసులు జోరుగా సాగుతున్నాయి. కీలక నాయకులను విచారణ చేస్తున్నారు. మాజీ ఎంపీల నుంచి మాజీ మంత్రుల వరకు అందరినీ విచారిస్తున్నారు. దీనిలో భాగంగానే వైసీపీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా విచారిస్తున్నారు. దీని అనంతరం.. సమయం చూసుకుని మిషన్ 3.0ను తెరమీదికి తీసుకురానున్నట్టు తెలుస్తోంది. అంటే.. ఇక, అరెస్టుల పర్వం.. జైళ్లు వంటివి తెరమీదికి రానున్నాయి. మిషన్ 1.0లో తప్పించుకున్న వైసీపీ.. మిషన్ 2.0, 3.0లలో మాత్రం తప్పించుకునే అవకాశం లేకుండా అష్ట దిగ్బంధనం చేస్తుండడం గమనార్హం.

## హోంమంత్రి అనిత కౌంటర్

దిశా యాప్ ను నిర్లక్ష్యం చేయడం వల్లే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ ప్రభుత్వం స్పందించింది. వైసీపీ విమర్శలపై స్పందించిన హోంమంత్రి వంగలపూడి అనిత ఘాటు కౌంటర్ ఇచ్చారు. వైసీపీ పాలనలో నివేదిక ప్రకారం మహిళలు, చిన్నారుల మీద 2,04,418 నేరాలు నమోదయ్యాయని, ఐదేళ్లపాటు జరిగిన నేరాలలో ఒక్క సంఘటనపై మాట్లాడని వ్యక్తి ఇప్పుడు శవ రాజకీయం కోసం ప్రాకులాడడానికి సిగ్గు పడాలన్నారు. 21 రోజుల్లో శిక్ష అంటూ చట్ట బద్ధత లేని దిశా చట్టంతో హడావిడి చేసి 2018 లో టీడీపీ ప్రభుత్వం పెట్టిన ఫోర్త్ లయన్ యాప్ పేరు మర్చి దిశా యాప్ అని చెప్పి మగవాళ్లతో కూడా డౌన్ లోడ్ చేయించారని మండిపడ్డారు. దిశా యాప్ లేకపోవటం వల్లనే నేరాలు అని అబద్దపు ప్రచారం చేస్తున్నారని హోంమంత్రి కౌంటర్ ఇచ్చారు. మరి మీ హయాంలో దిశా యాప్ ఉన్నప్పుడు అన్ని అఘాయిత్యాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆడబిడ్డల మీద ఏ చిన్న సంఘటన జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఎస్పీ తో మాట్లాడి చర్యలకు ఆదేశిస్తున్నారని , ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ చేపట్టి త్వరితగతిన నేరస్థులకు శిక్ష పడేలా చేయదానికి హైకోర్ట్ ని కోరుతున్నారని చెప్పారు.

## జగన్‌తో రాజీ లేదంటున్న చెల్లెమ్మ ?

పీసీసీ చీఫ్ హోదాలో జగన్ మీద షర్మిల పేల్చిన డైలాగులతో మొత్తం వ్యవహారం మారింది అని అంటున్నారు. కుదిరింది వ్యక్తిగతంగా ఉన్న ఆస్తులకు సంబంధించిన వివాదమే కావచ్చు కానీ రాజకీయంగా జగన్ తో విభేదించేందుకే షర్మిల నిర్ణయించుకున్నారని అంటున్నారు. ఆమెకు ఆస్తుల విషయం ఒక ఎత్తు అయితే రాజకీయంగా తాను నష్టపోయాను అన్నది మరో ఎత్తు అని అంటున్నారు. వైసీపీ కోసం ఆమె ఎంతో చేశారు. కానీ ఒక ఎంపీ సీటుని కూడా పొందలేకపోయారు అన్న బాధ అయితే ఉంది అని అంటున్నారు. జగన్ జైలులో ఉన్నపుడు పార్టీని మొత్తంగా నిలబెట్టింది వేల కిలోమీటర్ల షర్మిల పాదయాత్ర అని ఇప్పటికీ అంతా చెబుతారు. మరో వైపు చూస్తే 2014, 2019 ఎన్నికల్లోనూ షర్మిల చేసిన ప్రచారం కూడా వైసీపీ ఘన విజయంలో ముఖ్య పాత్ర పోషించింది అని కూడా అంటారు. మరి కారణాలు ఏమైనా కూడా ఆమెకు రాజకీయంగా అందలం అయితే దక్కలేదు. ఆమె రాజ్యసభను కోరుకున్నారు అని దానికి కూడా చాన్స్ ఇవ్వలేదని కూడా అప్పట్లో ప్రచారం సాగింది. సో ఇపుడు షర్మిల వేరే పార్టీలో ఉన్నారు. దేశంలో కాంగ్రెస్ కి మంచి భవిష్యత్తు కనిపిస్తోంది. ఆ పార్టీ ఆమెను నమ్మి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చింది. ఏపీలో కాంగ్రెస్ బలపడాలీ అంటే వైసీపీ బలహీనపడాలి. అందుకే షర్మిల ఈ రోజుకీ జగన్ మీదనే తన అస్త్రాలను ప్రయోగిస్తున్నారు అని అంటున్నారు. లేటెస్ట్ గా ఆమె చేసిన ఒక ట్వీట్ వైసీపీని వదలను అని అంటున్నట్లుగా చాలా స్పష్టంగా ఉందని అంటున్నారు. వైఎస్సార్ మానస పుత్రిక అయిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని జగన్ సొంత కుమారుడు అయి ఉండి నీరు కార్చారని షర్మిల ధ్వజమెత్తారు. అంతే కాదు జగన్ బీజేపీకి దత్తపుత్రుడు అని గట్టి ఆరోపణ చేశారు. అంటే ఏపీలో కాంగ్రెస్ వైపే దళితులు మైనారిటీలు బడుగులు పూర్తిగా ఉండాలని ఆమె ఒక వ్యూహంతోనే జగన్ కి బీజేపీకి ముడిపెడుతున్నారని అంటున్నారు. నిజానికి గతంలో బీజేపీతో జగన్ కి బంధం ఉన్నా ఇపుడు ఏమీ లేదు. వారికి వేరే నేస్తాలు దొరికారు. భవిష్యత్తులో కూడా ఆ బంధం గట్టిగానే ఉంటుందని సంకేతాలు ఉన్నాయి. సో బీజేపీకి జగన్ అవసరం లేదు. జగన్ కి కూడా బీజేపీ తీరు నచ్చడం లేదు. ఇదీ ప్రస్తుతం రాజకీయ పరిస్థితి. అయినా సరే జగన్ కి బీజేపీకి ముడిపెట్టడం ద్వారా వైసీపీకి ఉన్న ట్రెడిషనల్ ఓటు బ్యాంకు ని కాంగ్రెస్ వైపు తిప్పాలన్నదే షర్మిల ఆలోచన అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే ఇండియా కూటమి వైపు జగన్ చూస్తున్నారు అని ప్రచారం సాగుతోంది. అదే కనుక జరిగితే షర్మిలకు రాజకీయంగా ఇబ్బందులు ఎదురవుతాయి. అందువల్ల కూడా ఆమె రాజకీయంగా సొంత సోదరుడు అయిన జగన్ ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు అని అంటున్నారు.

# ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

**362 గ్రాముల బంగారు ఆభరణంలు, 3,55,000 నగదు స్వాధీనం**



**తిరుపతి రూరల్, విశ్వంవాయిస్ న్యూస్** తిరుపతి రూరల్ మండలం లోని తిరుమల నగర్, రెవిన్యూ కాలనీ లో 3 ఇళ్లలో దొంగతనం లు జరిగాయి. సుమారు 11 లక్షల నగదు, 438 గ్రాముల బంగారం దొంగతనం జరిగింది. ఈ విష యం పై తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఐపీఎస్ ఇచ్చిన ఆదే శాలతో చంద్రగిరి ఎస్‌డిపిఓ ప్రసాద్ ఇచ్చిన సూచనలు తో 4 ప్రత్యేక బృందలు గా ఏ ర్పడి వారి కోసం దర్యాప్తు చేసి గాలించి వా రిని 22 నా తిరుపతి బైపాస్ నందు ఆర్‌సి పురం సర్కిల్ వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుం డి చోరీ సొత్తు 360 గ్రాముల బంగారు ఆభరణం లు, 3,55,000 నగదు స్వాధీనం చేసుకొని ము ద్దాయి లను రిమాండ్ కు పంపడం జరిగింది.

# వంగవీటి రాధాను పరామర్శించిన మంత్రి నారా లోకేష్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఇటీవల అస్వస్థతకు గురై కోలుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని విజయవాడ చేరుకున్న మంత్రి.. అనంతరం తాడేపల్లి ప్రాతూరులోని వంగవీటి రాధా ఇంటికి స్వయంగా వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వంగవీటి రాధాకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## ఎడిటర్ వాయిస్

### పేదరికాన్ని గణించడం ఇలానా

'పేదరికం' అని వాళ్ళు పరిగణించేదానిని అంచనా కట్టే పనిలో అనేక అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు మునిగివున్నాయి. కొంత కాలం వరకూ ఈ పని ప్రపంచ బ్యాంక్ చూసేది. ఇప్పుడు ఐరాస అభివృద్ధి ప్రాజెక్టు, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ అనే ఆక్స్‌ఫర్డ్ సంస్థ ఆ పనిలో ఉన్నాయి. ఇవేవీ వాస్తవంగా పేదరికాన్ని అంచనా కట్టే లక్ష్యంతో లేవు. నయా ఉదారవాదాన్ని అందంగా చిత్రించే పనిలో ఉన్నాయి. "కడు పేదరికం" అంటే 2011 నాటి డాలర్ కొనుగోలుశక్తి ప్రాతిపదికన రోజుకు 1.90 డాలర్లు తలసరి వినియోగం కన్నా హీన స్థాయిలో ఉండడం. అంటే తలసరి రోజుకు దాదాపు రూ.53 ఖర్చు చేయగలిగే పరిస్థితి ఉంటే అది 'కడు పేదరికం' స్థాయికి ఎగువన ఉన్నట్టే. ప్రపంచబ్యాంక్ అంచనా ప్రకారం 1990 దశాబ్దం చివరి భాగంలో ఈ స్థాయి కన్నా దిగువన సుమారు 30 శాతం ప్రపంచ జనాభా ఉండేవారు. 2022 నాటికి ఆ స్థాయికి దిగువన కేవలం 10 శాతం కన్నా కూడా తక్కువే ఉన్నారని ప్రపంచబ్యాంక్ తెలిపింది. అంటే నయా ఉదారవాద విధానాల అమలు తర్వాత కోట్లాదిమంది ప్రపంచ జనాభా కడు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారు అన్నది ప్రపంచబ్యాంక్ చెప్పదలచుకుంది. ఇది పూర్తిగా లోపభూయిష్టమైన అంచనా. ఎలాగో ఇప్పుడు చూద్దాం.ప్రపంచబ్యాంక్ అంచనా కట్టే పద్ధతిలో మూడు పొరపాట్లు ఉన్నాయి. మొదటిది: ఒక వ్యక్తి దగ్గర ఉన్న సంపద పెరిగిందా, తరిగిందా అన్నది ప్రపంచబ్యాంక్ లెక్కలోకి తీసుకోకుండా కేవలం ఆ వ్యక్తి ఆదాయం పరిస్థితిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. రెండవది: ఒక వ్యక్తి ఆదాయాన్ని అంచనా కట్టడానికి ఆ వ్యక్తి చేసే వ్యయాన్ని ప్రాతిపదికగా తీసు కుంటుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## న్యాయవాది.. జర్నలిస్టులుగా ఎలా పనిచేస్తారు? ఒప్పుకోము'- సుప్రీంకోర్టు!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** లా ప్రాక్టీస్ చేస్తున్న వారు జర్నలిస్టు వృత్తిలో పనిచేయడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఈ తరహా ద్వంద్వ పాత్రలకు తాము అనుమతించమని తేల్చిచెప్పింది. ఓ కేసు విచారణలో భాగంగా ఓ న్యాయవాది-ఫ్రీలాన్స్ జర్నలిజం చేస్తున్నాడని గుర్తించిన సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. అనంతరం ఈ వ్యవహారంపై స్పందించాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు నోటీసులు సైతం ఇచ్చింది. 'లా చేస్తూ జర్నలిస్టా ఉండ కూడదు..!' బీజేపీ మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్పై న్యాయవాది మహ్మద్ కమ్రాన్ వేసిన పిటిషన్పై జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ ఏజీ మసిహ్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఈ విచారణలో భాగంగా, న్యాయవాది కమ్రాన్- ఒక ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా కూడా పని చేస్తున్నట్టు ధర్మాసనానికి తెలిసింది. దీనిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది.బార్ కౌన్సిల్ రూల్స్ ప్రకారం.. లాయర్గా ప్రక్టీస్ చేస్తున్న వారు ఇతర వృత్తుల్లో ఉండకూడదు!"లాయర్ అయినా అవ్వాలి లేదా జర్నలిస్ట్ అయినా అవ్వాలి. ద్వంద్వ పాత్రలను ఒప్పుకోము. ఇది ఎంతో గొప్ప వృత్తి. ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ అని అతను చెప్పుకోకూడదు," అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, సుప్రీంకోర్టు కమ్రాన్పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇది మొదటిసారి కాదు! లాయర్గా ప్రాక్టీస్ చేస్తున్న కమ్రాన్ ఫ్రీలాన్స్ జర్నలిజం చేస్తుండటంపై బార్ కౌన్సిల్తో పాటు యూపీ బార్ కౌన్సిల్కి సుప్రీంకోర్టు పలు ఆదేశాలిచ్చింది.

## ఓటరు చైతన్యంలో ఉత్తమ ప్రచారానికి

# మీడియా అవార్డు-2024కు ఎంట్రీలు ఆహ్వానం

- ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో చైతన్యం, అవగాహనపై అవార్డులు
- ప్రతి కేటగిరీలో ఒకటి వంతున నాలుగు కేటగిరీల్లో అవార్డులు
- ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా(టెలివిజన్)
- ఎలక్ట్రానిక్ మీడియా(రేడియో),ఆన్లైన్(ఇంటర్నెట్,సోషల్)మీడియా
- ఎంట్రీలను వచ్చే డిశంబరు 10వతేదీ లోగా భారత ఎన్నికల సంఘానికి పంపాలి
- 2025 జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున అవార్డుల ప్రదానం
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్.



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఓటు హక్కు వినియోగ ఆవశ్యకతపై ఓటర్ల చైతన్యం మరియు అవగాహన ప్రచారంలో ఉత్తమంగా కృషి చేసిన మీడియా సంస్థలకు-2024 పేరిట భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రదానం చేసేందుకు వివిధ మీడియా సంస్థల నుండి ఎంట్రీలను ఆహ్వానిస్తోందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా(టెలివిజన్), ఎలక్ట్రానిక్ మీడియా (రేడియో), ఆన్లైన్(ఇంటర్నెట్,సోషల్)మీడియా రంగాల్లో ఓటర్లలో చైతన్యం మరియు అవగాహన పెంపొందించేందుకు ఉత్తమ కృషి చేసిన వారికి రంగానికి ఒక అవార్డు వంతున భారత ఎన్నికల సంఘం 2012 నుండి ప్రతి యేటా అవార్డులు అందిస్తోందని తెలిపారు.2024 ఏడాదికి సంబంధించి వచ్చే ఏడాది జనవరి 25వ తేది జాతీయ ఓటరు దినోత్సవం రోజున ఈ అవార్డులను ప్రధానం చేయనుందని ఆయన తెలియజేశారు.అవార్డు కింద ప్రశంసా పత్రం తో పాటు జ్ఞాపిక ప్రధానం చేయనున్నారని సిఇఓ పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్నికల ప్రక్రియలో ఓటర్లను పెద్దఎత్తున భాగస్వాములను చేసేందుకు వారిలో ఓటుహక్కు వినియోగంపై చైతన్యం కలిగించడం,ఓటరుగా నమోదు,రిజిస్ట్రేషన్ వంటి అంశాలతో పాటు ఎన్నికలకు సంబంధించిన ఐటి అప్లికేషన్లు,యూనిక్ మరియు రిమోట్ పోలింగ్ కేంద్రాలు వంటి వాటిపై ప్రత్యేక కధనాలు ప్రచురణ,ప్రసారం చేయడం ద్వారా ఓటర్ల అవగాహనకు విశేష కృషి చేసిన మీడియా సంస్థలకు భారత ఎన్నికల సంఘం ఈఅవార్డులను ప్రదానం చేయనుందని సిఇఓ వివేక్ యాదవ్ తెలిపారు.ప్రత్యేక జ్యూరీ ఆధ్వర్యంలో క్వాలిటీ ఆఫ్ ఓటరు అవేర్నెస్ క్యాంపెయిన్,ఎన్నికలకు సంబంధించిన ఖచ్చితమైన,సమతుల సమాచారాన్నిఓటర్లకు అందించడం,స్పెషల్ షోలు,చర్చలు,నిపుణులతో కూడిన చర్చలు నిర్వహణ,ఎక్టంట్ ఆఫ్ కవరేజ్,క్వాంటిటీని ఈజ్యూరీ అంచనా వేస్తుందని తెలిపారు. అంతేగాక ఓటరు అవగాహన కార్యక్రమాలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికల నిర్వహణకు తీసుకున్నచొరవ వంటి అంశాలపై ప్రచురితమైన,ప్రసారం చేసిన కధనాలను పరిగణలోకి తీసుకుంటుందని తెలిపారు.అలాగే ఎన్నికలకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని హైలెట్ చేసి ప్రచురణ,ప్రసారం చేసిన అంశాల ఆధారాలను జ్యూరీ పరిశీలించి ఉత్తమ ఎంట్రీలను అవార్డులకు ఎంపిక చేయడం జరుగుతుందని సిఇఓ వివేక్ యాదవ్ పేర్కొన్నారు. ఎంట్రీలకు సంబంధించి 2024 ఏడాదిలో ప్రింట్ మీడియా న్యూస్ ఐటమ్స్,ఆర్టికల్స్ ప్రచురితమైన కాలం సెంటీమీటర్లు వివరాలను సాఫ్ట్ కాఫీ పిడిఎఫ్ లేదా న్యూస్ పేపర్,ఆర్టికల్స్ ఫుల్ సైజ్ ఫొటోకాఫీ,ప్రింట్ కాఫీ వివరాలను సమర్పించాల్సి ఉంటుందని సిఇఓ వివేక్ యాదవ్ తెలియజేశారు.అలాగే డైరెక్ట్ పబ్లిక్ ఎంగేజ్మెంట్ కు సంబంధించిన మరే ఇతర సమాచారా న్నైనా పంపవచ్చన్నారు.అదే విధంగా బ్రాడ్ కాస్ట్ టెలివిజన్(ఎలక్ట్రానిక్) మరియు రేడియో (ఎలక్ట్రానిక్) ఎంట్రీలకు సంబంధించి క్యాంపెయిన్,వర్కు సంక్షిప్త సమాచారం సిడి లేదా డివిడి లేదా పెన్ డ్రైవ్ ద్వారా బ్రాడ్ కాస్ట్,టెలికాస్ట్ అయిన వివరాలు సమర్పించాల్సి ఉంటుందని తెలియజేశారు.ప్రసారమైన అన్నిస్పాట్లు,న్యూస్ వివరాలను,ఓటరు అవగాహనకు సంబంధించిన న్యూస్ ఫీచర్లు లేదా ప్రోగ్రామ్ లకు సంబంధించిన సిడి లేదా డివిడి లేక పెన్ డ్రైవ్ రూపంలో టెలికాస్ట్,బ్రాడ్ కాస్ట్ అయిన వ్యవధి,తేదీ,సమయం మరియు ఫ్రీక్వెన్సీ వివరాలను సమర్పించాల్సి ఉంటుందని సిఇఓ తెలియజేశారు. ఆన్లైన్ (ఇంటర్నెట్, సోషల్) మీడియా ఎంట్రీలు పంపేవారు విధిగా ఓటరు అవగాహనకు సంబంధించిన ఆనిర్దేశిత సమయంలో చేసిన పోస్టులు, బ్లాగ్స్, క్యాంపెయిన్లు, ట్వీట్లు, ఆర్టికల్స్ వంటి వాటి వివరాలను పిడిఎఫ్ సాఫ్ట్ కాఫీ లేదా సంబంధిత వెబ్ లింక్ ద్వారా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.అలాగే పబ్లిక్ ఎంగేజ్మెంట్ కు సంబంధించిన ఇతర కార్యక్రమాలు, ఇంపాక్ట్ ఆఫ్ ఆన్లైన్ యాక్టివిటీ వివరాలను ఆయా ఎంట్రీలతో కలిపి సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఓటర్ల చైతన్యం,అవగాహనపై మీడియా అవార్డ్సు-2024కు ఎంట్రీలు పంపేవారు ఆంగ్లం,హిందీ మినహా మిగతా భాషలకు సంబంధించినవి ఆంగ్లం ట్రాన్సులేషన్ తో కలిపి పంపాల్సి ఉంటుందని భారత ఎన్నికల సంఘం స్పష్టంగా తెలియజేసిందని సిఇఓ వివేక్ యాదవ్ తెలిపారు.ఉత్తమ ఎంట్రీల ఎంపికలో ఎన్నికల కమీషన్ దే తుది నిర్ణయమని ఎంట్రీ దారులతో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలను చేయబోదని ఎన్నికల కమీషన్ తన లేఖలో స్పష్టం చేసిందన్నారు.ఎంట్రీలకి సంబంధించి విధిగా మీడియా హౌస్ యొక్క పేరు,అడ్రస్,టెలిఫోన్ నంబరు,ఫ్యాక్స్ నంబర్లు మరియు ఇ-మెయిల్ అడ్రస్ స్పష్టంగా వ్రాసి పంపాల్సి ఉంటుందని తెలిపారు.ఎంట్రీలను వచ్చే డిశంబరు 10వ తేదీ లోగా ఈక్రింది అడ్రస్ కు పంపాల్సి ఉంటుందని తెలియజేశారు.


ఎంట్రీలు పంపాల్సిన చిరునామా:
రాజేశ్ కుమార్ సింగ్,అండర్ సెక్రటరీ(కమ్యునికేషన్),
ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా,నిర్వాచన్ సదన్,
అశోకా రోడ్డు,న్యూఢిల్లీ 110001.
ఇ.మెయిల్:media-division@eci.gov.in.

## నాయకంపల్లిలో అగ్నిహెూత్రిని ఆలయ శంకుస్థాపనకు

# ముఖ్యమంత్రిచంద్రబాబుకు ఆహ్వానం


**శృంగేరి పీఠంఆంధ్ర తెలంగాణ ప్రతినిధి బంగారయ్య శర్మ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఆహ్వానం**





**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుని కాకినాడ జిల్లా నాయకంపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న అతిపెద్ద అగ్నిహెూత్రుని ఆలయ శంకుస్థాపన నవంబర్ 26వ తేదీన నిర్వహిస్తున్నారు ఈ శంకుస్థాపనకు శృంగేరి పీఠాధిపతులు విచ్చేస్తున్నారని ఈ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆహ్వానించిన ఆంధ్ర తెలంగాణ శృంగేరి ప్రతి నిధి బంగారయ్య శర్మ, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అనంతరం గోకవరం ఆటో యూనియన్ అందించిన 88 వేల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి చంద్రబాబుకి అందించిన జ్యోతుల నెహ్రూ అనంతరం జై ద్వారకా పోస్టర్ ప్రచార కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ప్రారం భించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్, మాజీ ఎమ్మెల్సీ చైతన్య విద్యాసంస్థల అధినేత చైతన్యరాజు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**ముమ్మిడివరం, విశ్వంవాయిస్ న్యూస్** ముమ్మిడివరం మండలం - అనాతవరం వైన్ షాప్ దగ్గర ఒక యు వకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు అతను మాగం గ్రామానికి చెందిన వ్యక్తి అంటున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి


# రూ.5 లక్షల ఆర్థిక సాయం

**రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత**




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** కడప జిల్లాలో పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో బలైన ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి, కడప జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. తక్షణమే ఆర్థిక సాయం అందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్ ను ఆదేశించామని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 19న కడప జిల్లా గోపవరం మండలంలోని సెంచురీ ప్యానెల్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న అటవీప్రాంతంలో ఇంటర్ విద్యార్థినిపై విఘ్నేశ్ అనే యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో విద్యార్థిని మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే నిందితుడిని అరెస్టు చేశామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడిపై విచారణ కొనసా గుతోందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా...మృగాళ్లు భయపడేలా కఠిన శిక్ష విధిస్తామని స్పష్టంచేశారు. ఈ నేపథ్యంలో బాధిత విద్యార్థిని కుటుంబానికి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలవాలని నిర్ణయించిందన్నారు. రూ.5 లక్షల మేర ఎక్స్ గ్రేషియా ప్రకటించిందన్నారు. తక్షణమే బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జేసీ అదితి సింగ్ ను ఆదేశించామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# వరద బాధితుల కోసం విరాళాలు



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్** ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసి పలువురు విరాళాలు అందజేశారు. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో రూ.7,40,116 విరాళాన్ని అందజేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయాల రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు యు.రఘుబాబు ఆధ్వర్యంలో రూ.1,10,000 విరాళం అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు తమవంతు సాయం అందిం చిన దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా

# బిఎస్ఎన్ఎల్ ఎడ్వైజరి కమిటీ సభ్యుడిగా ఎలుచూరి

**ఉండవల్లి, విశ్వంవాయిస్ న్యూస్** కాకినాడ, 22, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బిఎస్ఎన్ఎల్ ఎడ్వైజరి కమిటీ సభ్యుడిగా జనసేన పార్టీ 2014 లో నుండి క్రియా శిలకంగా వ్యవహరించిన ఎలుచూరి వరప్రసాద్ కు అవకాశం కల్పించారు తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు అలాగే పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కి, సివిల్ సప్లయ్స్ చైర్మన్ తోట సుధీర్‌కి , కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబుకి , కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు తనకు వచ్చిన ఈ అవకాశాన్ని పార్టీ కి వన్నె తెచ్చే విధంగా అందరి వద్ద మంచి గుర్తింపు చెర్చుకుంటానని తెలియజేశారు.



### ప్రభుత్వ మార్గదర్శకాలకు రైస్ మిల్లర్లకు మధ్యలో ఉన్న

## గ్యాప్‌ను పూరించండి

**జిల్లా కలెక్టర్ అర్. మహేష్ కుమార్**





**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం అక్టోబర్ 22: ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు రైస్ మిల్లర్లకు మధ్యలో ఉన్న గ్యాప్ లను పూరించి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లో జిల్లాలో ఉన్న రెండు రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతిని ధులతో సమావేశమై ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రి యపై సమీక్షించారు. ఈ సందర్భంగా మిల్లర్లు భారత ఆహార సంస్థకు లెవీ సేకరణ లో ఉన్న సమస్యలు గోదాముల సమస్యలు గోనెసంచులు తిరిగి మిల్లులకు చేరకపోవడం వంటి జిల్లాను యూనిట్ గా చేయడం లక్ష్యాలు నిర్దేశించడం, రా, రైస్ మిల్ బాయిల్ రైస్ మిల్లకు విడివిడిగా లక్ష్యాలు నిర్దేశించాలని సీఎంఆర్ జనరేట్ లివి అంశాలలో సమస్యలను పరిష్కరించాలని మిల్ల ర్లు ముక్తకంఠంతో అధికారులను కోరారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు సూచించిన పలు సమస్యలను క్షేత్రస్థాయిలో విచారించి అమలు విధానంలో ఉన్న గ్యాప్ లను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతులు మిల్లర్ల కమిటీలు ఏర్పాటు చేసి ఇరువురి సమన్వయంతో పారదర్శకంగా కొనుగోలు ప్రారంభించి కనీస మద్ద తు ధరలు కల్పించడం జరుగు తుందన్నారు. అంతిమంగా ఆరుగాలం శ్రమించి పండించిన రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్నదే ప్రభుత్వ ప్రధానోద్దేశ్యం అన్నారు. మిల్లర్లు 1: 1.5 నిష్పత్తిలో బ్యాంకు గ్యారం టీలను ఈ నెలాఖరులోపు జాయింట్ కలెక్టర్ నిశాంతి తెలిపారు. మిల్లు వద్ద వాహనాలు నిలిచి పోతే ఆన్లైన్ సాఫ్ట్వేర్ ద్వారా తెలుస్తుందని అటువంటి జాప్యాలు, తేమశాతం 17 గా ఉంటే తరుగు ఉండదని 18 శాతం ఉంటే ఒక కేజీ, 19 శాతం ఉంటే రెండు కేజీలు 20% ఉంటే మూడు కేజీలు, 21 శాతం ఉంటే నాలుగు కేజీలు 22 శాతం ఆ పైబడి ఉంటే గరిష్టంగా ఐదు కేజీలు మాత్రమే తగ్గించాలని అంతకుమించి తరుగును తగ్గించినా, మిల్లులు నిబం ధనలకు విరుద్ధంగా ఉన్న ఆయా రైస్ మిల్లర్లును బ్లాక్ లిస్టులో పెట్టడం తో పాటు అప రాధ రుసుము కూడా విధించ డం జరుగుతుం దన్నారు. ఏపీ రైస్ మిల్లర్స్ చట్ట ప్రకారమే రైస్ మిల్లులు అన్ని నిబంధనలతో కొనసాగాలని ఆమె స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు ఆర్డీవోలు డి ఎం సివిల్ సప్లయిస్ బాల సరస్వతి డీఎస్ఓ ఉదయ భాస్కర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సిహెచ్ వివి చౌదరి డి లక్ష్మీ నారాయణ, దుర్గారావు నారాయణ రెడ్డి తదితరులు మిల్లర్ల సమస్యలకు అధికారులకు వివరించగా మిగిలిన ప్రతినిధులు సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన ఆర్డీవో : కృష్ణ నాయక్


**పిడిఎస్ బియ్యంపై ఆరా**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండలోని రైస్ మిల్లులను ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తనిఖీ చేసి మిల్లుల వివరాలను సేకరించారు. మంగళవారం కోరుకొండలోని పలు ధాన్యం మిల్లులను సందర్శించి త్వరలో ఖరీఫ్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు విషయమై ధాన్యం మిల్లుల సామర్థ్యం, బ్యాంకుల ఆర్థిక లావాదేవీలు, గోడౌన్ సౌకర్యం వంటి అంశాలను పరిశీలించారు. అదేవిధంగా మిల్లుల యజమాన్యాల పూర్వపు ఆర్థిక పరిస్థితి పై ఆరా తీశారు. కోరుకొండ మండలంలోని సుమారు 11 మిల్లులు ధాన్యాన్ని సేకరిస్తున్నాయని, రైతులు తాము పండించిన ధాన్యాన్ని తమకు నచ్చిన మిల్లు వద్దకు తరలించవచ్చని, ధాన్యాన్ని విక్రయించిన 48 గంటల్లో ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందన్నారు. ధాన్యం సేకరించే మిల్లుల వద్ద గోనెసంచులు అందుబాటులో ఉంచమన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న పిడిఎస్ బియ్యం కొనుగోలు వంటి అంశాల పై మిల్లర్ల తో చర్చించినట్లు సమాచారం. పిడిఎస్ బియ్యాన్ని మిల్లర్లు సేకరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ఈ సౌకర్యం ఉపయోగించుకొని బయట వ్యక్తులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి సుస్వాగతం, సివిల్ సప్లైస్ అధికారిణి ఎల్ సునీత తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి

## జ్యోతుల ఆర్థిక సహాయం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పేద, నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఏ విషాదం జరిగినా, ఏ ఆపద వెంటాడినా ఆ ఆపన్నులను ఆదుకునేందుకు నేనున్నాను అంటూ సాయి ప్రియా సేవా సంస్థ వెంటనే ముందుకు వస్తోంది. బాధిత కుటుంబానికి కాసింత ఊరట కల్పించేందుకు వస్తు, నగదు రూపేణా సహాయం అందించి మీ వెనుక నేనున్నానంటూ భరోసా నిస్తోంది. ఈ క్రమంలో నియోజకవర్గంలోని గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామం బీసీ కాలనీ బీద కుటుంబంలోని పొన్నాడ పాము భార్య నాగమణి అకాలంగా ఇటీవల మరణించింది. నాగమణి మరణ విషయాన్ని ఆ గ్రామ జన సైనికులు ద్వారా తెలుసుకున్న సాయి ప్రియా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, జిల్లా జనసేన కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి సాయి ప్రియా ట్రేడర్స్ యజమాని జ్యోతుల శ్రీనివాసుకు తెలుపగా ఆయన వెంటనే ప్రతిస్పందించారు. పొన్నాడ పాము నివాసానికి వెళ్ళి నాగమణి మరణానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగమణి మృతికి నివాళి అర్పించారు. మృతురాలు నాగమణి దశ దిన కార్యక్రమం నిర్వహణ నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులు ఆదివిష్ణు, వేణమ్మలకు సాయి ప్రియా సేవా సంస్థ తరఫున జ్యోతుల శ్రీనివాసు తన వంతు సహాయంగా కొంత మొత్తాన్ని నగదు రూపంలో గుప్త దానం (ఆర్థిక సహాయం) చేసారు. మృతురాలు నాగమణి మరణం బీమా సొమ్ము విడుదలకు సంబంధించిన విషయంలో జనసేన పార్టీ తరుపున తగు సహాయ, సహకారాలను అందిస్తామని ఆ కుటుంబానికి జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు తగు హామిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్, సాయి ప్రియా సేవా సమితి జిల్లా కార్యదర్శి మేకల కృష్ణ, మొగిలి శ్రీను, జ్యోతుల సీతారాంబాబు, పోలం త్రిమూర్తులు, చేశెట్టి భద్రం, మంతిన గణేష్, దూళ్ళ శివ, కోలా శివ, సఖినాల లచ్చబాబు తదితరులు పాల్గొన్నారు

### ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

## కూటమి ప్రభుత్వం పని చేస్తోంది

**ఎన్నికల హామీల్లో భాగంగా దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేయనున్నాం**

**అర్హులందరికీ పెన్షన్లు అందచేస్తాం.. ప్రజలు విన్నవించిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తాం**

**ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాం : ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతోందని రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక 29వ డివిజన్‌లో కొత్తపేట రైల్వే గేటు సమీపంలో 6, 21, 22, 23, 24, 25, 29, 30, 31, 32, 33 డివిజన్లకు సంబంధించి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా డివిజన్లకు చెందిన ప్రజలు అశేషంగా హాజరై తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్జీలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు అందచేశారు. ముఖ్యంగా పెన్షన్లు, రేషన్ కార్డు, ప్రభుత్వ ఇంటి స్థలం తదితర సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజలు అర్జీ పెట్టుకున్నారు. ప్రజలు విన్నవించిన సమస్యలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఓపిగ్గా వింటూ అర్జీలు స్వీకరించి ఆయా శాఖల అధికారులకు ప్రజల సమస్యలు పరిష్కరించాలంటూ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే తమ కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. దానిలో భాగంగానే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఈ దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల్లో కొన్నింటిని ఇక్కడనే పరిష్కరించడం జరుగుతుందని, మరి కొన్నింటిని ఆయా శాఖలు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. ప్రధానంగా ఎక్కువమంది ప్రజలు పెన్షన్లు కొరకు దరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వ నూతన పెన్షన్లు ఇవ్వకపోగా, ఉన్న పెన్షన్ దారులను అనర్హులుగా గుర్తించడంతో పాటు అర్హులైన ఏ ఒక్కరికి పెన్షన్ అందించలేదన్నారు. అదేవిధంగా ప్రజలు రేషన్ కార్డు కొరకు కూడా దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. రేషన్ కార్డు లేకపోవడం వలన ప్రభుత్వం అందించే ఏ పథకానికి లబ్ధిదారులుగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు అర్హత ఉండదన్నారు. గత ప్రభుత్వంలో అర్హులైన వారికి కూడా రేషన్ కార్డు మంజూరు చేయక పోవడంతో అమ్మఒడి, హౌసింగ్ వంటి పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు అందలేదని చెప్పారు. ప్రజల వద్దకే పాలన దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల వద్దకే వచ్చి ఆయా ప్రాంతాల్లోని సమస్యలను తెలుసుకుంటున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు చేయడంలో



ప్రజాభీష్టం మేరకే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టి ఆదిశగా ప్రభుత్వం ప్రజా దర్బార్ వేదిక ద్వారా అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా దర్బారులో ఇచ్చిన అర్జీలతోపాటు ఈ కార్యక్రమానికి రానివారు ఎవరైనా ఉంటే వారి సమస్యలను వారి పరిధిలోని సచివాలయంలో అందజేయాలని వాటిని కూడా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ముఖ్యంగా ప్రజలు పెన్షన్లు, రేషన్ కార్డ్, ఇళ్ల స్థలాల గురించి అడుగుతున్నారని వారి అర్హతను బట్టి అందించే క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని ప్రజలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ఆయా డివిజన్ల ఇన్‌ఛార్జ్‌లు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో కంబాల ప్రత్యేక పూజలు

**అన్న సమారాధనకు కంబాల లక్షరూపాయలు విరాళం**





**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారిని విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. మంగళవారం శ్రీ రాజ రాజేశ్వరి ఆలయం వద్ద కమిటీసభ్యులు, దాతల సహాయ సహకారంతో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పాల్గొని, అన్న వితరణకు తనవంతు సహాయంగా లక్షరూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కంబాలకు పూలమాలు వేసే సాలువలతో ఘనంగా సత్కరించారు. కోరుకొండ, చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస, నీరుకొండ బాబ్జి, రామసేనసభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ కళ్యాణ్, ఆలయ కమిటీ సభ్యులు పచ్చారి వెంకట రమణ, కానుబుజ్జి. సూర్యచంద్రం, నల్లమిల్లి సత్తిబాబు, కలచర్ల శ్రీను, తెలగంశెట్టి శివ కుమార్, కర్రి వీర గణేష్, కట్ట సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉన్నత విలువలకు కట్టుబడిన వ్యక్తి ఎస్.ఆర్. శంకరన్

**జిల్లా కలెక్టర్ షగిలి షాన్ మోహన్**



**కాకినాడ కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశ చరిత్రలోనే ఐ ఏ ఎస్ లో ఆదర్శ ఉన్నత విలువలకు కట్టుబడి ఉన్న వ్యక్తి ఎస్ ఆర్ శంకరన్ గారి అని కాకినాడ జిల్లా కలెక్టర్ షగిలి షాన్ మోహన్ తెలిపారు. మంగళవారము ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఆవరణలో సామాజిక హక్కుల వేదిక ఉమ్మడి జిల్లా చైర్మన్ తాటిపాక మధు ఆధ్వర్యంలో ఎస్ ఆర్ శంకరన్ 90 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ముందుగా జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనతో పాటు అసిస్టెంట్ కలెక్టర్, జిల్లా డి ఆర్ ఓ డి తిప్పే నాయక్, ఆర్ డి ఓ ఎస్ మల్లిబాబు, రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామారావు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమం కోసం ఆయన కృషి ఎంతో చేసారని ఆయన అన్నారు. వారి ఆదర్శం ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన కోరారు. ఆర్డీఓ ఎస్ మల్లిబాబు మాట్లాడుతూ జీవితాంతం ప్రజలకు నిబద్ధులై ఉండే అరుదైన అధికారుల్లో ఎస్ ఆర్ శంకరన్ గారు ప్రథమ స్థానంలో ఉంటారని ఆయన పుస్తకాలు చదివి పెరగామని ఆయన అన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామారావు మాట్లాడుతూ ఆయన బతికినంత కాలం దళిత గిరిజన ఆదివాసీ అట్టాడకు వర్గాల కోసం ప్రత్యేకంగా పనిచేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఉన్నారని అన్నారు. దళిత వేత్త రామేశ్వరావు మాట్లాడుతూ అంటారనితనం రూపుమాపడానికి ఆయన కృషి ఎంతో ఉందని అన్నారు పేదవర్గాలకు ఇళ్ల స్థలాలు , భూములు పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సామాజిక హక్కుల వేదిక చైర్మన్ తాటిపాక మధు మాట్లాడుతూ బడుగుల ఆత్మ గౌరవ కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు పదవి విరమణ అనంతరం



పౌర సమాజం కోసం అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన మహనీయుడు ఎస్ ఆర్ శంకరన్ అని ఆయన కొనియాడారు అయిన విలువలను అందరూ పాటించాలని ఆయన సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు పిట్టా వరప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు, ఎస్ ఎఫ్ ఐ రాజా, చింతపల్లి సుబ్బారావు, పప్పు ఆదినారాయణ ,ఎన్ జి ఓ రాష్ట్ర నాయకులు జనార్ధన్, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉద్యోగులు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల తదితర నాయకులు పాల్గొన్నారు.

## రీసర్వే పూర్తయిన గ్రామాలలో
# భూ సమస్యలను గ్రామసభలు ద్వారా పరిష్కరించుకోండి



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రీ సర్వే పూర్తయిన గ్రామాలలో భూ సమస్యలను గ్రామ సభలు ద్వారా పరిష్కరించుకునేందుకు అవకాశం ఉందని అంబాజీపేట తాసిల్దార్ జవ్వాది వెంకటేశ్వరి అన్నారు. మంగళవారం వక్కలంక మరియు కముజువారిలంక గ్రామాలలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా వక్కలంక సర్పంచ్ వాసంశెట్టి రేవతి పెదబాబు, కముజువారిలంక సర్పంచ్ సరస్వతుల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సభలు ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు. రైతులు. భూ యజమానులు. మండల సర్వేయర్ గీత రమేష్, విలేజ్ సర్వేయర్స్ త్రినాధ్,సాయి,రాజేష్ పంచాయితీ సెక్రటరీ యు తాతాజీ. వీఆర్వో పి. కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో
# ఊరూ వాడా అభివృద్ధి జాతర



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో ఊరూ వాడా జాతరలా సాగుతుంది. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి, సరిపల్లి, గోపవరం, కూనవరం గ్రామాల్లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు







## సదస్సుకు మండల స్థాయి అధికారులందరూ
# విధిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి
### రాజోలు తాసీల్దార్‌తో దళిత నాయకులు

**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** అక్టోబర్ నెల ఆఖరి తారీఖున జరిగే సివిల్ రైట్స్ డే సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై నిర్వహించే అవగాహన సదస్సుకు మండలస్థాయి అధికారులందరూ విధిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రాజోలు తాసీల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్ కు దళిత సంఘాల నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు తాసీల్దార్ ను కల్సిన దళిత సంఘాల నాయకులు గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ వర్గాలు అట్రాసిటికి గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందని రాజోలు తాసీల్దార్‌తో



మాట్లాడారు. గత సెప్టెంబర్ నెలల్లో సోంపల్లి గ్రామంలో జరిగిన చట్టాల అవగాహన సదస్సుకు సోషల్ వెల్ఫేర్ అధికారితో పాటుగా రాజోలు పోలీస్ అధికారులు హాజరుకాకపోవడంపై దళిత నాయకులు తాసీల్దార్ ఎదుట అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ,జేఏసీ రాజోలు సఖినేటిపల్లి మండలాల కన్వీనర్లు మట్టా సురేష్ కుమార్, తాడి సహదేవ్,నాలుగు మండలాల జేఏసీ జాయింట్ ట్రజరర్ చిలకపాటి శ్రీధర్,మండల జేఏసీ ట్రజరర్ చింత మదుకుమార్,కలిగితి త్రీమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తనయుడు అరెస్ట్‌పై మీడియా సమావేశం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ అరెస్టుపై మీడియా సమావేశం నిర్వహించారు. పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల క్రితం ఓ హత్య కేసులో ఎటువంటి సంబంధం లేని ఎఫ్ఐఆర్‌లో కనీసం పేరు కూడా లేని నా కుమారుడు శ్రీకాంత్‌ను హఠాత్తుగా రాజకీయ కక్షతో అరెస్ట్ చేశారు. ధర్మేష్ అనే వ్యక్తితో మాడు పేర్లు చెప్పించి కావాలనే కేసులు ఇరికించి మదురైలో అరెస్టు చేయడం జరిగింది. మధురై పలని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకునేందుకు శ్రీకాంత్ మదురై వెళ్లడం జరిగింది. రాజకీయ కక్షతో స్థానిక నాయకులు మంత్రులు ఇదంతా చేశారు న్యాయస్థానాల్లో మాకు న్యాయం జరుగుతుంది నా కుమారుడు నిర్దోషి అని నిరూపిస్తాను. నేను గాని నా కుటుంబ సభ్యులు గానీ ఈ యొక్క ఇన్వెస్టిగేషన్లో ఎంటర్ అవ్వలేదు గత 30 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో కోనసీమ జిల్లాలో గాని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అటు తెలంగాణలో కూడా నా గురించి నా క్యారెక్టర్ గురించి అందరికీ తెలుసు. కోనసీమ అల్లర్ల విషయంలో వీడియోలో ఉన్న అందరిని అరెస్ట్ చేయడం సరికాదని నేను ఆరోజు వ్యతిరేకించాను కానీ ఆ రోజు ప్రభుత్వ ఒత్తిడి వల్ల కొంత మంది అమాయకులు అరెస్ట్ అయి ఉండవచ్చు. అది దృష్టిలో పెట్టుకుని మేము ఏదో చేశామని ఈరోజు వారు ఉన్నత పదవుల్లో ఉన్నారు. దోషి అని వాళ్ళ అన్న నిర్దోషి అని మేము అన్న అల్టిమేట్ గా తీర్పువ్వాల్సిందే న్యాయ స్థానాలు న్యాయస్థానం మీద మాకు పూర్తి నమ్మకం ఉంది. స్థానిక మంత్రి నిన్న ప్రెస్ మీట్ లో డిసీజ్డ్ భార్యకి రెండు ఎకరాలు పొలం ఇస్తానని మంత్రి చెప్పారని ఆయన చెప్పడం జరిగింది దానిని తీవ్రంగా ఖండిస్తున్నాను. స్వయంగా నేను వెళ్లి కేసులు పెట్టొద్దని చెప్పడం గాని రెండు ఎకరాలు పొలం ఇస్తానని గాని ఆవిడని నేరుగా కలవడం గానీ నేను చేశానని నిరూపించగలిగితే ఆవిడైన నేను వచ్చానని ప్రెస్ మీట్ పెట్టి చెప్పగలిగితే మీరు నిరూపించ గలిగితే అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి సాక్షిగా నేను దేనికైనా సిద్ధం. ఈ కేసుకు నాకు ఎటవంటి సంబంధం లేదు ఈ కేసును నిద్రావస్థలో పెట్టమని పోలీస్ వ్యవస్థకి చెప్పలేదు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగిరెడ్డి మాట్లాడుతూ నిన్నటి నుండి ఇప్పటివరకు మనిషిని ఇక్కడకు తీసుకొచ్చారు లేక కూడా తెలియకుండా మభ్య పెట్టడం చాలా దురదృష్టకరం. ఎవరైతే ఈ ప్రభుత్వన్ని ప్రశ్నిస్తారో వారి పేర్లు పాతవి కొత్తవి కలుపుకొని బుక్కులో రాసి వాళ్ళని బ్లాక్మెయిల్ చేసి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చంద్రబాబు నాయుడుపై వేలెత్తి చూపే నాయకులపై తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నం జరుగుతుంది. ప్రభుత్వం నాలుగు నెలల్లో పరిపాలన కంటే కక్ష పూర్తి కార్యక్రమాలు తప్పుడు కేసులు పెట్టడం అనేక దురాగతాలను ప్రోత్సహించే విధంగా ఈ ప్రభుత్వం పాలన చేస్తుంది.

# ఈరోజు మంత్రిని అయ్యాను అంటే మీ వల్లే : మంత్రి సుభాష్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** శెట్టిబలిజ వర్గీయుల సమావేశంలో స్పష్టం చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్.. భారీగా తరలివచ్చిన శెట్టిబలిజ సామాజిక వర్గీయులు.. రాజకీయ పార్టీలకతీతంగా తరలివచ్చిన నాయకులు. యువత. సత్తెమ్మ తల్లి సాక్షిగా చెబుతున్న మీ పట్ల ఎప్పుడు విధేయుడుగా ఉంటా.. కోనసీమ అల్లర్ల కేసులలో తాను కూడా బాధ్యుడు నేనని. అనేక మంది అమాయకులు కేసులో ఇరుక్కోవడం జరిగిందని అన్నారు. ఆ కేసులను గత ప్రభుత్వం కొట్టివేయడం జరిగిందని తెలిపారు. ఆర్థిక. విద్య. వైద్య. ఎవరికి ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉండటంలో వెనుకాడనని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. వచ్చే నవంబర్ 24న జరిగే కార్తీక వన సమారాధన కార్యక్రమానికి అయ్యే ఖర్చు తన తండ్రి మాజీ కౌన్సిలర్ వాసంశెట్టి సత్యం భరించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి.. రాష్ట్ర నలుమూలల నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.



# గోవులకు ఆకలి తీర్చేదేవరు ?
### కాకినాడ మున్సిపల్ కమిషనర్ గారు గోవులపై కనికరం చూపరూ !



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** గోవులను పవిత్ర గోమాతలాగా పూజించే భరతమాత గడ్డపై ఆకలి తీర్చలేకపోతున్నారు. గోవులను రక్షించడానికి ఎన్నో చట్టాలు వున్నా అవి పటించుకోము, పాటించలేము. కాని గోవులు మీద ప్రేమ అంతా పబ్లిసిటీ కోసమో, రాజకీయ ప్రయోజనాలు కోసమో తప్ప ప్రశ్నించే వారు వుండరు. కాకినాడ సిటీ,రూరల్ మెయిన్ రోడ్ మధ్యలో అనేక గోవులు, గేదెలు,ఎద్దులను వాటి యజమానులు గాలికి వదిలేయటం తప్ప సరైన సదుపాయాలు లేకుండా వాటిని చూస్తున్నారు. అయితే వాటినుండి వచ్చే పాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు కాని, కడుపు నిండా ఆహారం పెట్టలేకపోతున్నారు. అవి ఆకలికి తట్టుకోలేక సర్పవరం జంక్షన్ సంత మార్కెట్ రోడ్‌నందు ఆకలితో ప్లాస్టిక్ సంచులను, పేపర్,రబ్బర్ వంటి వాటిని తింటున్నాయి. వాటిని తిని అనారోగ్యం చెంది శనిపోయిన పరిస్థితి కూడా వుంది వుంది. తక్షణమే కాకినాడ మున్సిపల్ కమిషనర్ గోవులు యొక్క యజమానులుపై చర్యలు తీసుకొని వాటిని సురక్షత ప్రాంతంలో ఉంచేలా, సరైన ఆహారం అందేలా చూడాలని అదేశాలు ఇవ్వాలి. లేని పక్షంలో గోవులు యజమానులుపై జంతు సంరక్షణ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కాకినాడ మున్సిపల్ మరియు రూరల్ ప్రాంతంలో ఎక్కడ చూసిన మెయిన్ రోడ్లు మధ్యలో గోవులు,గేదెలు ఉండటంతో ప్రయాణికులు కు ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. అదే మార్గంలో ఎంతోమంది ప్రయాణం చేసినా నాకెందులే వదిలేస్తున్నారే తప్ప కనీసం గోవులపై జాలి చూపడం లేదనే వాదన వుంది. వెంటనే కాకినాడ మున్సిపల్ కమిషనర్ స్పందించి తగు చర్యలు తీయనుకోవాలని ప్రజాభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కందుల దుర్గేష్‌ని మర్యాదపూర్వకంగా కలసిన తాతాజీ

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నాయకులు కల్వకొలను తాతాజీ ఇంకా లింగోలు పండు అర్ డి ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొని దుశ్శాలువా కప్పి కందుల దుర్గేష్ ని సక్తరించారు



## ఎస్సీ పేటలోనే ఎందుకు?..
# వేరే స్థలం ఉందికదా !....
### - వాకలపూడి ఎస్సి పేటలో అంగనవాడి స్కూల్ పిల్లలు ఆడుకునే ఆట స్థలాన్ని పంచాయతీ పరం చేయటానికి ప్రయత్నిస్తున్న ఈఓ పాండురంగారావు




**వాకలపూడి, విశ్వం వాయిస్ న్యూస్ :** వాకలపూడి గ్రామపంచాయతీ పరిధిలో గల ఎస్సీ పేటలో బహిర్భూమి గత 40 సంవత్సరాలుగా ఎస్సీ పేటలో పిల్లలు ఆట స్థలంగానూ అంగన్ వాడి స్కూలు మరియు పిల్లలు ఆట స్థలంగానూ ఉపయోగించుకుంటూ ఉన్నారు. గత ప్రభుత్వంలో ఆ స్థలంలో వాటర్ ట్యాంక్ కట్టాలని నిర్ణయంతో ఒక తీర్మానం చేయడం జరిగింది. దానిని ఎస్సీ పేటలోని పెద్దలు యువకులు అందరూ కలిసి అడ్డుకుని వాకలపూడిలో అనేక మిగులు భూమి ఉండగా ఎస్సీ పేటకు చెందిన ఈ కొంచెం భూమిలో మాత్రమే ఎందుకు కడుతున్నారని ప్రశ్నించగా దానిని అక్కడితో ఆపడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి అదే ప్రయత్నంతో ఇప్పుడు వాటర్ ట్యాంక్ కట్టడానికి పనులు ప్రారంభిస్తున్నారు. దీనిపై న్యాయపరమైన పోరాటానికి కూడా మేము సిద్ధంగా ఉన్నాం ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు మాతా సుబ్రహ్మణ్యం, బీవీఫ్ జిల్లా కన్వీనర్ మరియు పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి బుల్లి రాజు వాకలపూడి ఎస్సీ పేట పెద్దలు జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్లు అక్రమ నిల్వలపై విజిలెన్స్ దాడులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి వారి కార్యాలయము, రాజమహేంద్రవరం మంగళ వారం 22.10.2024వ తేదీన రాజమహేంద్ర వరం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఎస్. పి ఎమ్. స్నేహిత ఆధ్వర్యములో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం మండలములోని భట్నవిల్లి గ్రామములో డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును ఆక్రమముగా నిల్వ వుంచారు అన్న సమాచారం మేరకు (02) రెండు ప్రదేశముల యందు తనిఖీలు నిర్వహించగా 1. బలభద్ర మల్లిఖార్జునరావు తండ్రి మాణిక్యం వారి ఇంటి నందు (09) తొనిమిది డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును, 2. భలభద్ర పాపారావు కిరణ మరియు కూల్ డ్రింక్స్ నందు (08) ఎనిమిది డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును, మొత్తం వెరసి (17) పదిహేడు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును ఆక్రమముగా నిల్వ వుంచిన కారణముగా సదరు (17) పదిహేడు సిలిండర్లును సి.ఎస్.డి .టి, అమలాపురం వారు స్వాధినపర్చుకొని సంబందిత షాపుల యాజమానులపై యుఎస్ 6ఎ ఆఫ్ ఈ సి చట్టం 1955 & ఎల్ పి జి (సరఫరా & పంపిణీ నియంత్రణ) ఆర్డర్ 2000 క్రింద కేసులు నమోదు చేసియున్నారు. ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారి నాగవెంకట రాజు, నవీన్ కుమార్. వలీ, లోవరాజు, సి.ఎస్.డి.టి భారతి పాల్గొన్నారు.

# జనసేన-తెదేపా జెండా స్థూపాలు ఆవిష్కరించిన నాయకులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం, ఉప్పులగుప్తం మండలం సరిపల్లి గ్రామంలో జనసేన, తెలుగుదేశం పార్టీల జెండా స్తూపాలను స్థానిక నాయకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండలాద్యక్షులు ఆకుల సూర్య నారాయణమూర్తి, ఆకుల బుజ్జి, గ్రామ కమిటీ అధ్యక్షులు గెద్దం శ్రీను, ఇసుకపట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమా మహేశ్వర రావు, లింగోలు పండు, ఆర్.డి.యస్.ప్రసాద్, వాకపల్లి వెంకటేశ్వరరావు, చిక్కం సుధా మోహన్, నాగ మానస, పడాల నానాజీ, త్సవటపల్లి జ్యోతిబాబు, పిల్లా ప్రసాద్ మరియు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీసుల వలయంలో ప్రజా అభిప్రాయ సేకరణ
### - ఓడలరేవు గ్రామాన్ని దత్తత గ్రామంగా తీసుకోవాలి..
### - ఎమ్మెల్యే ఆనందరావు

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం ఓడలరేవు గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అధ్యక్షతన ఓఎన్జిసి పర్యావరణ కాలుష్యంపై ప్రజా అభిప్రాయ శేఖరణ కార్యక్రమ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఓఎన్జిసి ఆయిల్ మరియు గ్యాస్ పర్యావరణ కాలుష్యం కోసం ప్రజా అభిప్రాయాలు సేకరించారు




ఈ సమావేశంలో భాగంగా కోనసీమ లో 40 ఏళ్లు నుండి ఓఎన్జీసీ సంస్థలు వేల కోట్లు రూపాయలు కోనసీమ నుండి సంపదను దోచుకుంటున్నారు తప్ప కోనసీమ ను అభివృద్ధి చేయడంలో శూన్య మని ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేశారు. ఓడలరేవు గ్రామం నుండి కోట్లు రూపాయలు దోచుకుని గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ఓఎన్జీసీ సంస్థ వైపల్యం కంటికి కనిపిస్తుందని అన్నారు. ఇప్పటివరకు గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా కుంటి సాకులు చెప్తూ కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహ వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ఒడలరేవు గ్రామాన్ని ఓఎన్జిసి దత్తత తీసుకుని అన్నివిధాల గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని ,స్థానికులకు ఉద్యోగాలు కలించకూడ ఓఎన్జిసి అధికారులు వారి బంధువులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. 4 వేల కోట్లు తో పైప్ లైన్ 10 బావులు పనులు చేస్తామని అన్నారు .103 కోట్లు తో నది కోత నివారణకు చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్ర్యమంలో సర్పంచ్ మల్లాడి మంగయ్యమ్మ ఉమామహేశ్వరరావు , అర్ డి ఓ మాధవి, జెడ్పీటీసీ కునుకు గౌతమీ, యల్ల దొరబాబు,దెందుకురి సత్తిబాబు రాజు ,ఇసుకుపట్ల రఘుబాబు,రాకపు విజయలక్ష్మి ,బర్రె సీతారత్నం , మధుర కుమార్ స్వామి ,ఓఎన్జీసీ అధికారులు, పలు ప్రజాప్రతినిధులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొమరం భీం జయంతి

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరులోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో కొమరం భీమ్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివాసుల కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు జయంతి జరుపుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఐటిడిఏ సిబ్బంది అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎటపాకలో ప్రధాన తపాలా కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**- అధికారులు ఈ విషయంపై దృష్టిసారించాలి - మాజీ ఏజిపి పడిసిరి శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రదాన తపాల కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రముఖ న్యాయవాది , మాజీ ఏజిపి పడిసిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఎటపాక మండల కేంద్రంగా ఉన్నపుడు ప్రజలు స్థానిక ప్రభుత్వ కార్యాలయాల వద్దకు అనేక పనులు నిమిత్తం వస్తుంటారని, అటువంటి సందర్భంలో ప్రధాన తపాలా కార్యాలయం అందుబాటులో లేకపోవడం వల్ల స్టాంపులు లేకపోవడం, స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్ పంపాలంటే 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న నెల్లిపాక వెళ్లి పోస్ట్ చేయాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి మండల కేంద్రంలో వెంటనే ప్రధాన తపాలా కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని పడిసిరి శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.





బుధవారం/23/అక్టోబర్/2024
www.viswamvoice.com

కాకినాడ జిల్లా ఎడిషన్

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## ఘనంగా కొమరం భీం 123వ జయంతి వేడుకలు



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో కోతులు కోట గ్రామంలో కొమరం భీం విగ్రహం వద్ద 123వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది స్వాతంత్ర్య సమర యోధులు, ఆదివాసీ హక్కుల పోరాట యోధులు, ఆదివాసి ముద్దు బిడ్డా, ఆదివాసీల తరుపున జల్, జంగిల్, జమీన్ కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన వీరుడు కొమరం భీం 123 వ జయంతిని ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించండ జరిగింది, అనంతరం నాయకులు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాలలో ఆదివాసి హక్కులను, చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు వైఖరి సక్రమంగా లేదు, కాపాడాల్సిన బాధ్యత ఉండి కూడా నిమ్మకు నీరెత్తనట్టు ఉంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు, ఎవరో చెస్తారు అని ఎదురు చూడటం కన్నా మనకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన మన హక్కులు చట్టాల కోసం మనమే పోరాటం చేయాలని పిలుపు నీచ్చారు, ఇకనైనా మన మేధావులు,ఉద్యోగులు అందరు ఐక్యమై ఉద్యమాలు చేయకపోతే భవిష్యత్ లో మన జాతి అంతరించి పోతుంది అని అన్నారు రాజకీయ పార్టీ లలో ఉన్న నాయకులు కూడా మన హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ విగ్రహ దాత సున్నం. వేంకటేశ్వరరావు, ఆదివాసి జె ఏ సి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్, ఏ ఏస్ పి జిల్లా అద్యక్షులు సోడి. ముత్తయ్య, ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్ట.జోగారావు, ఆదివాసి అడ్వకేట్ మడివి రవి తేజ, వి ఆర్ ఓ, ఎం వినయ్ కుమార్, బెతి. ముత్తయ్య, ఎం. చంటి, కె. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తంతి సమాచార శాఖ సలహా మండలి సభ్యుడుగా కృష్ణ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సామాజిక సేవా రంగం, రాజకీయ రంగాలు రెండూ తన రెండు కళ్ళుగా భావిస్తూ, రెండు రంగాలనూ సమన్వయం చేసుకుంటూ తనదైన శైలిలో విశిష్ట సేవలను అందిస్తోన్న మేకల కృష్ణను భారత సంచార నిగం లిమిటెడ్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంనకు చెందిన మేకల కృష్ణ ఈ నియామక పదవిలో 13.07. 2026 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కొనసాగుతారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెలికాం (బిఎస్ఎన్ఎల్) సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ దినేష్ చంద్ర ఈ నెల 15 న అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. 2024 ఎన్నికల్లో ఎన్.డి.ఎ. తరపున పోటీ చేసిన కాకినాడ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్, పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొణిదెల పవన్ కల్యాణ్, ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సత్యప్రభ, తుని నియోజకవర్గం ఎమ్మె ల్యే అభ్యర్థి యనమల దివ్య విజయం కోసం ఒక పక్క పార్టీ ప్రచార కార్యకర్తగా, మరో పక్క పార్టీ మీడియా పౌ సమాచార అధికారిగా, ఎన్నికల పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల శిక్షకులు, పోల్ మేనేజ్మెంట్ వ్యవహార కర్తగా, పార్టీ ఎన్నికల వ్యయ నిర్వాహకులుగా మేకల కృష్ణ రేయింబవళ్ళు నిర్విరామంగా, నిర్విఘ్నంగా, క్రియాశీలకంగా బహుముఖ కృషి చేస్తూ విశ్వసనీయ సేవలను అందిం చారు. పార్టీకి కృష్ణ చేసిన సేవలను కాకినాడ ఎన్.డి.ఏ. ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ గుర్తించారు. దీంతో కృష్ణ కృషికి తగిన ప్రతిఫలంగా ఈ నియామక పదవిని కట్టబెట్టేందుకు ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కృషి చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యునిగా కృష్ణను నియమిం చాలని కోరుతూ ప్రభుత్వా నికి సిఫారసు చేసారు. తనకు ఈ నియామక పదవి లభించినందుకు జనసేనాని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, పత్తిపాడు నియోజవర్గం జనసేన పార్టీ బాధ్యులు వరుపుల తమ్మయ్యబాబులకు మేకల కృష్ణ పత్రికాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన భాద్యతలను సక్రమంగా నిర్వహిస్తానని వెల్లడించారు.

## మహిళలు, బాలికలపై లైంగిక వేధింపులు అరికట్టాలి




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళలు, బాలికలపై నానాటికి పెరుగుతున్న లైంగిక వేధింపులను అరి కట్టాలని న్యాయవాది కొమ్మూరి శ్రీనివాస రావు పేర్కొన్నారు. రమణయ్య పేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగా హన కార్య క్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో మహిళలు లేదా బాలికలపై అత్యాచారాలు జరుగుతూనే ఉండడం బాధాకరమన్నారు. ఇంటర్నెట్, పబ్బులు, సెల్‌ఫోన్లలో అశ్లీలత దీనికి ప్రధాన కారణమన్నారు. ఆడపిల్లలపై అత్యాచారాలు చేసేది అధిక సంఖ్యలో పరిచయస్తులేనని అన్నారు. వీటిని నిరోధించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వ రరావు, ఎస్. శ్రీ నగేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

### చట్టి ప్రధాన రహదారిపై మద్యం దుకాణం వద్దంటూ

## ఐటీడీఏ పీవోకి గ్రామస్తుల పిర్యాదు






**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతూరు మండలం చట్టి గ్రామం వద్ద నూతన మద్యం దుకాణం అదే గ్రామంలో ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసే విధంగా సంబంధిత గుత్తేదారు సిద్ధమవడంతో గ్రామస్తులు దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గ్రామం లో ఊరు బయటకు మద్యం దుకాణం ఏర్పాటు చేసుకోండి ప్రధాన రహదారిపై వద్దంటూ చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే నిత్యం ట్రాఫిక్ ఇబ్బంది అవుతుంది అలాగే నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతుందని వారు ఆరోపించారు. అలాగే ప్రధాన రహదారిపై మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల మొత్తం జనావాసాలు ఉండటంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులుకి గురి అవుతారు అని వారు ఆరోపించారు. ఇన్ని సమస్యలు ఎదురయ్యే ప్రధాన రహదారిపై మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే గ్రామస్తులు అందరం ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సదరు గుత్తేదారు వెంటనే ఏఆలోచనను మానుకొని ప్రధాన రహదారిపై ఏర్పాటును నిలుపుకోవాలని హెచ్చరించారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రహదారిపై మద్యం దుకాణం ఏర్పాటు నిలిపివేయాలంటూ వారు డిమాండ్ చేశారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## ఘనంగా కొమురం భీమ్ జయంతి



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో కొమురం భీమ్ 124 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం తెలియజేశారు. తొలుత కళాశాలలో కొముర భీమ్ చిత్రపటానికి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం అసఫ్ జాహి నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు కొమురం భీమ్ అనీ, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గెరిల్లా పద్ధతిలో పోరాడరని, ఇతను అడివిని జీవనోపాధిగా చేసుకొని నిజాం నవాబుల అధికారాలను తోసిపుచ్చాడన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో ఉండేటటువంటి భూములను నాన్ ట్రైబల్స్ కొనకుండా పీసా చట్టం ఏర్పాటు చేయబడిందన్నారు. చరిత్ర విభాగాధిపతి బి.శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన అమరుడు కొమురం భీమ్ అనీ, పోరాట పటిమను గురించి సవివరంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### పేద ప్రజలందరికీ

## మెరుగైన వైద్యం అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం'



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆరోగ్యశ్రీ వర్తించని పేద ప్రజలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ తో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని కాకినాడ రూరల్ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి అన్నారు. మంగళవారం కాకినాడ రూరల్ మండలం సూర్యారావు పేట లైట్ హౌస్ ప్రాంతానికి చెందిన దూడ దుర్గారావుకి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.77,470లు చెక్కును తమ నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఏ ఒక్క కుటుంబం బాధ పడకూడదన్న సదుద్దేశంతో తమ విజ్ఞప్తి మేరకు బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని వక్తలు తెలిపారు. పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండల పరిధిలోని విజయ రాయుడుపాలెం, పెద్దాపురప్పాడు, కొంగోడు, గొర్రిపూడి, పాతర్లగడ్డ గ్రామాల్లో రూ. 75 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా, తూము చక్రధర్ కరప మండల జనసేన టిడిపి అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు, బండారు మురళి తదితరులు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు భోగిరెడ్డి కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్, బొండ సూర్యనారాయణ, ఎలుగుబంట్ల వీర రాజేష్, ఆట్ల గోవిందరాజులు, పేపకాయల సత్తిబాబు, గొల్లపల్లి బుజ్జి యాళ్ల శ్రీను, కోన వీరభద్రరావు, నక్కా గోవింద్, బోధిరెడ్డి శివ, యనమదల దొరబాబు, ఎంపిటిసి పబ్బినీడి పద్మావతి సర్పంచులు ఎలుగుబంట్ల సీతారామ వీర రాఘవులు, బిరుద శ్రీనివాస్ అప్పారావు, నాగిరెడ్డి ఏసుబాబు, డీఈ శ్రీనివాస్, ఈవోపీఆర్డి సలాది వీర వెంకట శ్రీనివాస్ రావు, జేఈ శైలజ, బెంజిమెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెసింగికి రైతు సంఘం సత్కారం

**- మెగాసూపర్ బజార్‌గా అభివృద్ధి చేయాలి - దూసర్లపూడి రమణరాజు**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** సూపర్ బజార్ చైర్మన్‌గా ఎన్నికైన జనసేన రాష్ట్ర నాయకుడు ప్రెసింగి ఆదినారాయణ ను ఆర్ టి సి కాంప్లెక్స్ రైతు బజార్ రైతు సంఘం సత్కరించింది. ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణ రాజు చేతుల మీదుగా అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా రమణరాజు మాట్లా డుతూ దివంగత ఎస్ఆర్ఎంటి అధినేత కంటిపూడి కంటిపూడి వీర్రాజు చౌదరి హయాంలో అప్పటి తొలి చైర్మన్ యార్లగడ్డదశరథ రామారావు చేసిన కృషి సూపర్ బజార్ కాంప్లెక్స్ నిర్మాణం నగర చరిత్రలో నిలిచిన అపూర్వ ఘట్టం కాగా ఇందుకు దోహదమయిన దివంగత లోక్ సభాపతి గంటి మోహన చంద్ర బాలయోగి మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతుల సీతారామ మూర్తి సహకార సంస్థ చైర్మన్ ఆకాశం శ్రీరామ చంద్ర మూర్తి తోడ్పాటు వలన సూపర్ బజార్ అగ్రగామిగా నిలిచిందన్నారు. మరల ప్రెసింగి ఆదినారాయణ హయాంలో పదవీ బాధ్యతలకు మాత్రమే పరిమితం కాకుండా అభివృద్ధికి మలుపుగా నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని మెగా సూపర్ బజార్ చేయాలని కోరారు. మెయిన్ రోడ్ కాంప్లెక్స్‌లో మరో అదనపు అంతస్తు నిర్మించాలన్నారు. జిల్లా కేంద్రంలో మెగా సూపర్ బజార్ గా ప్రగతి మెట్లు సాధించా లని ఆకాంక్షించారు. డిప్యూటీ సి ఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సంపూర్ణ సహకారం వున్నందున మెగా ప్రాజెక్ట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేయించి భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పదవీ బాధ్యతలు పొందాలన్నారు. ప్రెసింగి రాజకీయ జీవితంలో పదవుల కోసం ఆరాటం చూపకుండా పూర్వ కాంగ్రెస్ హయాంలో మల్లాడి స్వామి 1989లో రెండవసారి ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడానికి మంత్రిగా చరిత్ర సాధించిన ఘనత వెనుక ఆయన అందించిన కృషి ఒక మైలురాయి కాగా.. 1999లో వనమాడి వేంకటేశ్వరరావు తొలిసారి ప్రవేశం చేసిన తెదేపా రాజకీయాల్లో అప్పటి ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడానికి తనకున్న అనుభవంతో సంపూర్ణంగా దోహదపడిన తీరు నిఘంటువుగా నిలిచిందన్నారు. అదే కృషి అనుభవంతో పవన్ కళ్యాణ్‌కు అండగా మొదటి అడుగు నుండి బాసటగా నిలిచిన కారణంగా కూటమి ప్రభుత్వం రావడానికి రాజకీయ శ్రేణుల్లో చైతన్యం రావడానికి కలిసి వచ్చిందన్నారు. కార్యక్రమంలో రైతు బజార్ సంఘం నాయకులు పాల్గొన్నారు. ప్రెసింగి మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం పాటుపడే పెద్దల సలహాలు సూచనలు స్వీకరించి పవన్ కళ్యాణ్ బొలిశెట్టి సత్య వనమాడి కొండబాబు పంతం నానాజీ తంగెళ్ళ ఉదయ శ్రీని వాస్ సహకారంతో కూటమి ప్రతినిధుల ద్వారా సూపర్ బజార్ అభివృద్ధి ప్రణాళిక చేపడతామని పేర్కొన్నారు.

### పాత్రికేయులూ...

## ఇతర మార్గాలవైపు చూడకండి ...!

**- ఎమ్మెల్యేను కలిసిన "ది శంఖవరం ప్రెస్ క్లబ్"**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నియోజకవర్గంలోని పౌరులుగా, పాత్రికేయులుగా మీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాను... మీకు సహాయకారిగా ఉంటాను... మీరు పార్టీకి మద్దతుగా ఉండండి... ఇతర మార్గాల వైపు చూడకండని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హితవు పలికారు. నేను ఎమ్మెల్యేగా విజయం సాధించినా, ఓడినా ఆరు నెలల కాలం వ్యవధిలో నియోజకవర్గంలోని అర్హులైన పాత్రికేయులు అందరికీ ఇండ్ల స్థలాలను ఇప్పించేందుకు కృషి చేస్తానని నాడు రాజా హామీని ఇచ్చారనీ, ఎమ్మెల్యేగా మీరు నెరవేర్చండని ఎమ్మెల్యేకు సీనియర్ పాత్రికేయుడు జక్కల నాగ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. దుపరి పాత్రికేయులు ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహం (బుజ్జి), రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్, శంఖవరం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, ఉపాధ్యక్షులు ఓలేటి లక్ష్మినారాయణ, పూర్వపు తూర్పు గోదావరి జిల్లా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు పర్వత సురేష్‌లను ఎమ్మెల్యే స్వగృహం ప్రాంగణంలోనే మర్యాదపూర్వకంగా కలిశారు.

### ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని

## అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం

**- సూపర్ సిక్స్‌లో భాగంగా దీపావళి కానుకగా అమలు**
**- ఎటపాక ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్**



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈసారి ఏపిలో దీపావళి ధమాకా అదిరిపోతుందని , సూపర్ సిక్స్ లో భాగంగా హామీ ఇచ్చిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని దీపావళి రోజు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని ఎటపాక ఐ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ తెలిపారు. మహిళలకు దీపావళి కానుకగా ఉచిత సిలిండర్ల పథకాన్ని అమలు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నెల 24 నుంచి బుకింగ్ చేసుకునే ఏర్పాటు కల్పించిందని తెలిపారు. దీపావళీ పండగ సందర్భంగా ఈ నెల 31 తేదీ నుంచి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఇచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారని పేర్కొన్నారు. ఒక్కో సిలిండర్ పై రూ.851 రాయితీ ప్రభుత్వం భరించనుందని , ఏడాదికి రూ.2,684 కోట్ల ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలియచేశారని ఎటపాక ఐ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ తెలిపారు.



## నాగా కుటుంబాన్ని పరామర్శించిన జక్కంపూడి

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** జంబుపట్నం మాజీ సర్పంచ్ రాజానగరం నియోజకవర్గ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ సభ్యులు నాగా సత్తిబాబు తండ్రి నాగా వెంకటరాజు ఇటీవల స్వర్గస్తులైనారు. రాజానగరం మాజీ శాసనసభ్యులు వైయస్సార్సీపి యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా నాగా సత్తిబాబు ను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం స్వర్గీయ వెంకటరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వుల్లి అప్పన్న దొర, వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రతిభావంతులైన పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు
## డీఎస్సీకి ఉచిత శిక్షణ నమోదుకై గడువు పొడిగింపు

**- ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అక్టోబరు 25 వరకు అవకాశం - యం.సందీప్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో ప్రతిభావంతులైన పేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సాంఘిక గిరిజన సంక్షేమ శాఖల అధ్వర్యంలో ఉచిత డీ ఎస్సీ శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరిగినదని ఇన్చార్జి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి యం.సందీప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు www.jnanabhumi.ap.gov.in web site నందు నమోదు చేసుకోనుటకు చివరి తేది: 25-10-2024 వరకూ పొడింగించినట్లు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదరు శిక్షణ ఇచ్చు విద్యా సంస్థలు ఈ అవకాశంను వినియోగించుకోవలసిందిగా సందీప్ తెలిపారు.







### కొమరంభీం 123వ జయంతిలో
## ఘన నివాళులర్పించిన ఆదివాసి నాయకులు



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** కొమరంభీం 123వ జయంతి సందర్భంగా ఘనంగా పూలమాలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆదివాసీ నాయకులు నివాళులర్పించామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవిపట్నం మండలం, దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాల నందు కొమరంభీం 123 జయంతి సందర్భంగా ఘనంగా పూలమాలతో కొమరంభీం చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు,ఆదివాసీ నాయకులు నివాళులర్పించామన్నారు. ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీం జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగన పోరాటం చేసి ఆదివాసీల స్వయంపాలన రాష్ట్ర సాధనే లక్ష్యంగా పోరాటం సాగించి అమరుడైన పోరాట యోధుడు కొమరం భీం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.పండురెడ్డి, ఉపాధ్యాయుడు కొమరం రామ కృష్ణ దొర, ఎస్.ఎం.సి చైర్మన్ కొమరం వెంకటేశ్వర్లు దొర,మాజీ ఎస్.ఎం.సి చైర్మన్ తుర్రం రమేష్ దొర,ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర మరియు విద్యార్థులు మొదలైన వారు హాజరయ్యారన్నారు.

## వాసవీ క్లబ్ ద్వారా స్ఫూర్తివంతమైన సేవలు

**- ఎపిఐఐసి మాజీ ఛైర్మన్ శివరామ సుబ్రహ్మణ్యం - ఘనంగా వాసవీక్లబ్ డిస్కాన్ 2024 వేడుకలు**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజానికి స్ఫూర్తివంతమైన సేవలు అందిస్తున్నారని ఎపిఐఐసి మాజీ ఛైర్మన్ శ్రిఘాకోళ్ళపు శివరామ సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక కాతేరు వెంకటాద్రి కల్యాణ మండపంలో మంగళవారం వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ వి215ఎ ఆధ్వర్యంలో వాసవీ క్లబ్ డిస్కాన్ 2024(రాణి ప్రవీణ్‌ల కోలాహం) వేడుకగా జరిగింది. కాన్ఫరెన్స్ ఛైర్మన్ బోడా సాయి సూర్యప్రకాష్ పర్యవేక్షణలో వాసవి క్లబ్ వి 215ఎ గవర్నర్ కాళ్ళకూరి విపిఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివరామ సుబ్రహ్మణ్యం విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వాసవీ క్లబ్ ఇంటర్నేషన్ ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ అన్నారు. 29దేశాలలో 1500లకు పైగా క్లబ్‌లతో లక్ష మందికి పైగా సభ్యులతో సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సంస్థ సేవలం వైశ్యులకు మాత్రమే కాకుండా సమాజంలో పేదరికంలో ఉన్న ప్రతి ఒక్కరికి చేయూతను అందించే ప్రయత్నం చేస్తుందన్నారు. వాసవీ క్లబ్ తనకు ఎప్పుడూ స్ఫూర్తి ఇస్తుందన్నారు. సమాజం పట్ల నిబద్ధత, సేవా దృక్పధంతో నడుచుకునే వాసవీ కుటుంబంలో తాను సభ్యుడిని కావడం ఎప్పుడూ గర్విస్తానన్నారు. వాసవీ క్లబ్ ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాలకు సహకారం అందించడానికి తాను ఎళ్ళవేళలా ముందుంటానన్నారు. వాసవి డిస్ట్రిక్ట్ వి215ఎను సేవ కార్యక్రమాల్లో ముందుంచుతున్న ప్రవీణ్‌కుమార్‌ను అభినందించారు. వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ రవిచంద్రన్ మాట్లాడుతూ వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ లక్ష మంది సభ్యులు, 1800 క్లబ్‌లతో 29 దేశాలలో సేవలు అందిస్తున్నారు. ప్రవీణ్ కుమార్ సారధ్యంలో వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ వి215ఎ ఈ ఏడాది కాలంలో విశేషమైన సేవలు అందించి, సేవల్లో ముందున్నారని కితాబు ఇచ్చారు. గత ఏడాది కాలంలో అందించిన సేవలను సమీక్షించుకోవడంతో పాటుగా వచ్చే ఏడాది కొత్త కార్యవర్గం ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలన్న దానిపై చర్చించుకునే విధంగా వాసవీ డిస్కాన్ 2024 నిర్వహించుకోవడం జరిగిందన్నారు. వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ వి 215ఎ గవర్నర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ గవర్నర్ రవిచంద్రన్ అందించిన స్ఫూర్తితో ఈ ఏడాది కాలంలో తమ డిస్ట్రిక్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వి215ఎ సేవా కార్యక్రమంలో ముందుండటంలో సహాయ సహకారాలు అందించిన క్లబ్ సభ్యులకు, కాన్ఫరెన్స్ కమిటీ ఛైర్మన్ బోడా ప్రకాష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్కీడిప్ నిర్వహించి విజేతల కు బహుమతులు అందజేశారు. ముందుగా జాతీయ పతాకాన్ని, వాసివీ పతాకాన్ని ఆవిష్కరించారు. వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ వి215ఎ నూతన గవర్నర్‌గా ఎన్నికయిన యెండూరి రాఘవ కుమారికి బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ గ్రంధి సురేష్, క్యాబినెట్ ట్రెజరర్ కేసవరపు నాగ ప్రశాంత్, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి శ్రీనివాసులు, శ్రిఘాకొళ్ళి కరుణకుమార్, డాక్టర్ కృష్ణ పచ్చిపులుసు మరియు వివిధ క్లబ్‌ల నుండి 1200 మంది సభ్యులు హాజరయ్యారు.

### రాజమహేంద్రవరంలో
## హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలి

**- అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధుల వినతి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** చారిత్రక రాజమహేంద్రవరంలో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలని అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు కోరారు.మంగళవారం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వర రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిముక్కల అనంతరావు,అల్లంకి శివప్రసాద్, రాష్ట్ర సహ కార్యదర్శి బీర అరుణ్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు కుంచె రాంబాబు,దీపాటి శ్యాంబాబులు రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు వినతి పత్రం అందజేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో ఎం.సుజాత కు వినతి పత్రం అందించారు. ఈ విజ్ఞాపన పత్రాన్ని తప్పనిసరిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు పంపిస్తామని ఏవో సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరంలో రోడ్డు, రైలు, వాయు రవాణా మార్గాలు అందుబాటులో ఉన్నాయని, విస్తారమైన ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలు, న్యాయవాదులు హైకోర్టులో కేసు వేయాలంటే అమరావతి వెళ్లాల్సి వస్తుందని, ఇది ఎంతో వ్యయ ప్రాయాసులతో కూడిన వ్యవహారం అన్నారు. అదే హైకోర్టు బెంచ్ రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేస్తే ఈ జిల్లాల ప్రజలందరికీ ముఖ్యంగా న్యాయవాదులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. తక్షణం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి హైకోర్టు బెంచ్‌ను రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసేలా నిర్ణయం తీసుకోవాలన్నారు.

### మణికంఠ కుమార్‌కు నాథస్వరంలో
## రాష్ట్రస్థాయి ఆంధ్రరత్న అవార్డు పురస్కారం అందజేత

**- నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు ఘన సత్కారం**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అఖిల భారత తెలుగు సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి రాష్ట్రస్థాయి పురస్కారాలు నిర్వహించారు. నాథస్వరంలో సేవలు అందించిన తూర్పుగోదావరి జిల్లాకు చెందిన తోనంగి మణికంఠ కుమార్ రాష్ట్ర స్థాయి ఆంధ్రరత్న అవార్డు పురస్కారాన్ని ఎంపిక య్యాడు.

మంగళవారం ఉదయం విజయవాడ లో స్థానిక ప్రెస్ క్లబ్‌లో సాంస్కృతిక సంస్థ నిర్వహించిన 24వ ఆత్మీయ పురస్కారాల ప్రధానోత్స వ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్రం నుంచి ఎంపికైన తోనంగి మణికంఠ కుమార్‌ను అన్నమయ్య జిల్లా మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్, కన్నడ నటి పంకజ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో ఆంధ్ర రత్న పురస్కార అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు మణికంఠ కుమా రును అభినందించారు. ఈ కార్యక్రమంలో కోనంగి రామారావు, పెద్ద సాయిబాబా, బర్రె కొండబాబు, గారెడ పైడిరాజు, విజనగిరి బంగారురాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు ఎన్వి శ్రీనివాస్‌పై చర్య తీసుకోవాలి

**- నా డబ్బులు నాకు ఇప్పించి న్యాయం చేయాలి - శ్రీనివాస్ దాడి ఘటనను హోమ్ మంత్రికి వివరించా - మంత్రి సూచన మేరకు అడిషనల్ ఎస్పీని కలిశా - న్యాయం చేస్తారని భావిస్తున్నా - యాంకర్ కావ్య**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 13న వైసీపీ నాయకుడు ఎన్వి శ్రీనివాస్ తనపై దాడి చేసిన కేసులో న్యాయం చేయాలని యాంకర్ కావ్య కోరారు. రాజమండ్రి సెంట్రల్ జోన్ ఆఫీసులో అడిషనల్ ఎస్పీని యాంకర్ కావ్య మంగళవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ హోం మంత్రి వంగలపూడి అనితను కలసి జరిగిన ఘటన వివరించామన్నారు. హోం మంత్రి భరోసా ఇచ్చి రాజమండ్రి అడిషనల్ ఎస్పీని కలవమని చెప్పారని దాంతో ఈరోజు వచ్చి కలిసినట్లు ఆమె తెలిపారు. వైసిపి నాయకుడు ఎన్ వి శ్రీనివాస్ మాపై దారుణమైన ఆరోపణ చేశాడని ఆమె విచారం వ్యక్తం చేశారు. అసలు తండ్రి కూతుర్లు ఎక్కడైనా కలిసి మద్యం సేవిస్తారా అని ఆమె ప్రశ్నించారు.

### స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమాన్ని సందర్శించిన
## ఏయు లా కాలేజీ ప్రిన్సిపల్ సీతామాణిక్యం

**- స్వర్ణాంధ్ర సేవలు స్ఫూర్తిదాయకం**
**- స్వర్ణాంధ్ర సేవలకు అందరూ సహకరించాలి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అన్నార్తులు ఆకలి తీర్చడంతోపాటు మహిళలకు శిక్షణ ఉపాధి కల్పించడంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ స్ఫూర్తివంతమైన సేవలు అందిస్తుందని ఆంధ్ర యూనివర్సిటీ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ సీతామాణిక్యం ప్రశంసించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నగర ప్రముఖులు,హీరో సైకిల్స్ వ్యవస్థాపక డీలర్ కీర్తిశేషులు సి పి రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం స్వర్ణాంధ్రలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతామాణిక్యం మాట్లాడుతూ నగరంలో అన్నార్తుల ఆకలి తీర్చడం కోసం స్వర్ణాంధ్ర సేవా సంస్థ చేస్తున్న కృషి అందరూ అభినందించాల్సిందే అన్నారు. స్వర్ణాంధ్ర రాంబాబు చేస్తున్న అన్నదాన సేవలకు అందరూ మరింతగా సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. న్యాయ కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా స్వర్ణాంధ్ర తరఫున సీతామాణిక్యంను దుస్సాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర నిర్వాహకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ సీతా మాణిక్యం మన రాజమండ్రి ఆడపడుచుగా ఈ స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణం అన్నారు. ఆమె ఎదిగిన తీరు మహిళలకు స్ఫూర్తినిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సిబ్బంది, సిపి రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీ విఘ్నేశ్వర రాధాకృష్ణ సహిత
## కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మహా అన్నదానం

**- 5 వేల మంది భక్తులు అమ్మవారి ప్రసాదం స్వీకరణ**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక మంగళవారపుపేట కొబ్బరికాయల మార్కెట్ దగ్గర శ్రీ విఘ్నేశ్వర రాధాకృష్ణ సహిత కనకదుర్గ అమ్మవారి ఆలయంలో 20వ వార్షిక దేవీశరన్నరాత్రి మహోత్సవాలు వైభవంగా జరిగిన సంగతి తెల్సిందే. ఉత్సవాలు ముగిసిన నేపథ్యంలో ఆలయ ధర్మకర్తలు, వైఎస్ఆర్సీపీ4వ క్లస్టర్ అధ్యక్షులు పెంకే సురేష్ కుమార్, సుధారాణి (మాజీ కార్పొరేటర్) దంపతులు ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజమహేంద్రవరం వైఎస్ఆర్సీపీ పార్లమెంటరీ ఇంచార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, గూడూరి రాధిక,వైఎస్ఆర్సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి,గుత్తుల మురళీధర్, కోడి ప్రవీణ్,మాజీ కార్పొరేటర్ పిల్లి నిర్మల పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అధితులు,పెంకె కుటుంబసభ్యులు చేతుల మీదుగా దాదాపు 5వేలమంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని అందజేసారు. ఈసందర్భంగా ఆలయ ధర్మకర్త పెంకే సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఆలయంలో ప్రతియేటా ఉత్సవాలు నిర్వహిస్తూ, ఈ ఏడాది 20వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించామని గుర్తుచేశారు. రాట ముహూర్తం మొదలుకుని ప్రతి కార్యక్రమం దిగ్విజయంగా అమ్మవారి అనుగ్రహంతో నిర్వహించగలిగామని ఆయన చెప్పారు. తమ సహచరులు, కుటుంబ సభ్యులు, భక్తుల సహాయ సహకారాలతో ఉత్సవాలు విజయవంతంగా చేయగలిగామన్నారు. ఈరోజు మహాన్నదానం ఉదయం 11గంటలకు మొదలు పెట్టి, మధ్యాహ్నం 3గంటలు దాటిన తర్వాత కూడా కొనసాగిందని ఆయన ఆనందంగా చెప్పారు. అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ ఇలాగే ఉండాలని, ప్రతి కుటుంబానికి సుఖ సంతోషాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెంకే సురేష్ మిత్రబృందం, కుటుంబ సభ్యులు,శీర వెంకటేశ్వరావు, అరిఫుల్లా ఖాన్, జొన్నాడ విల్సన్, కర్రి శ్రీను,కిలంపల్లి రాజు, చల్లా గణేష్, రుక్మందరావు, తాళ్లూరి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## బి.సిలకు రక్షణ చట్టం చెయ్యాలి

**- చట్టసభల్లో బీసీ రిజర్వేషన్, కులగణన పై దృష్టిపెట్టాలి**
**- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో బిసిలకు మేలు**
**- నామినేటెడ్ పదవుల్లో సమాన భాగం బిసిలకు ఇవ్వాలి**
**- లద్దిక మల్లేష్ మాతృమూర్తికి శాంతి చేకూరాలి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** లద్దిక మల్లేష్ మాతృమూర్తికి శాంతి చేకూరాలి అని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఎపి ఇన్చార్జ్ నూకాలమ్మ, జాతీయ కన్వీనర్ నాగేశ్వరరావు అన్నారు. బి.సిలకు రక్షణ చట్టం చేయాలని, కులగణన చేపట్టాలని, బిసిలకు చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జ్ వై.నూకాలమ్మ, సంఘం జాతీయ కన్వీనర్ వై.నాగేశ్వర రావు కోరారు. బిసిలకు రక్షణ చట్టం తేవడానికి కృషి చేస్తూనే కులగణన కోసం, చట్టసభల్లో బిసి రిజర్వేషన్ కోసం సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖరాశారని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. నామినేటెడ్ పదవుల్లో బిసిలకు సమాన భాగం ఇవ్వాలని ఆమె కోరారు. మల్లేష్ తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. బిసి నాయకుడు కేకే సంజీవరావు, తదితరులు కూడా విచ్చేసి మల్లేష్‌ని పరామర్శించారు.

## గ్రామాల్లో ప్రజలకు ఏ అనారోగ్యం వచ్చిన స్పందించే పీఎంపీలే

**- పీఎంపీలకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు**

**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్ మరియు ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) నిడదవోలు,కొవ్వూరు మండలాల ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు ఆదివారం నిడదవోలు ఆనంద్ ఇన్ కాన్ఫరెన్స్ హాల్ నందు మండల అధ్యక్షులు పోతుల సత్య వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజమండ్రికి చెందిన లిటిల్ స్టార్స్ అండ్ షి ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ సౌభాగ్య లక్ష్మీ హాజరై మాట్లాడుతూ మహిళలు ఇబ్బందులు పడే గర్భకోశ వ్యాధులను ఏవిధంగా గుర్తించాలి, ఏవిధమైన ప్రధమ చికిత్సలందిచాలో వివరించారు. చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ సీజనల్‌గా చిన్న పిల్లల్లో వచ్చే వైరల్ జ్వరాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాండ్రాకుల వీర వెంకట సత్యనారాయణ, కోశాధికారి పేరూరి ధాన శంకరం, సీహెచ్ సత్యనారాయణ మూర్తి, తోరం వీరు వెంకట్రావు గోవిందరావు శ్రీనివాస్ కృష్ణారావు సురేష్ సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.



# నిత్య మీనన్.. ఒకటే మాట.. ఒకటే బాణం..!



మలయాళ భామ నిత్యా మీనన్ సౌత్ సినిమాలకు సంథింగ్ స్పెషల్ అని చెప్పొచ్చు. ఆమె నటనతో సౌత్ సినీ ఆడియన్స్ ని తన అభిమానులుగా మార్చేసుకుంది. తెలుగులో అయితే నిత్యా మీనన్ కు సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. నానితో అలా మొదలైంది సినిమాతో మొదలైన నిత్య టాలీవుడ్ కెరీర్ కొన్ని ప్రత్యేకమైన సినిమాలు అందించేలా చేసింది. ఐతే తెలుగుతో పాటు తమిళ్ లో కూడా నిత్య తన స్పెషాలిటీ చూపిస్తూ వచ్చారు. ఈమధ్యనే ఆమెకు తిరుచిత్రంబళం సినిమాకు నేషనల్ అవార్డ్ వచ్చింది. ఈమధ్యనే జాతీయ అవార్డ్ అందుకున్న నిత్యా మీనన్ తన సంతోషాన్ని ప్రేక్షకులతో పంచుకుంది. ఇక అదే క్రమంలో ఓ ఇంటర్వ్యూలో తన సినిమా సెలక్షన్ గురించి మరోసారి గట్టిగా చెప్పింది అమ్మడు. తనకు నచ్చిన కథ వస్తే చేస్తా తప్ప కమర్షియల్ సినిమాల్లో నటించేది లేదని కెరీర్ మొదటి నుంచి చెబుతున్న నిత్యా మీనన్ ఇప్పటికీ అదే మాట మీద ఉంది. అందుకే ఆమె కెరీర్ మధ్యలో కొంత గ్యాప్ వచ్చేలా చేసింది. కంటెంట్ ఉన్న సినిమాలు మాత్రమే చేస్తా కమర్షియల్ మసాలా సినిమాల్లో నటించేది లేదని లేటెస్ట్ ఇంటర్వ్యూలో మరోసారి స్పష్టం చేసింది నిత్యా మీనన్. అభినయంలో ఒక్కో హీరోయిన్ కి ఒక్కో స్టైల్ ఉంటుంది. నిత్యా చేసిన పాత్రల్లో సహజత్వం ఉట్టి పడుతుంది. అందుకే ఆమె సౌత్ సినీ ప్రియులకు ప్రత్యేకమైన నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఐతే తనకు నచ్చిన కథలు మాత్రమే చేస్తానని ఘంటాపథంగా చెబుతుంది నిత్యా మీనన్. " చేసిన ప్రతి పాత్రకు గుర్తింపు రాలేదని ఎప్పుడు కోరుకోలేదని అంటున్న నిత్యా మీనన్ తాను చేసిన పాత్ర సంతోషాన్ని ఇస్తే చాలని అంటుంది. ఐతే నేషనల్ అవార్డ్ వస్తుందని అసలు ఊహించలేదని చెప్పుకొచ్చింది. మంచి పాత్ర అయితే చిన్న సినిమా అయినా చేస్తా అది మొదలవ్వడం కోసం ఎదురుచూస్తా కానీ మసాలా సినిమాలకు మాత్రం అసలు ఛాన్స్ లేదని అంటుంది నిత్యా మీనన్. మొత్తానికి జాతీయ అవార్డ్ నిత్యా మీనన్ లో కాన్ఫిడెన్స్ ని ఇంకాస్త పెంచిందని చెప్పొచ్చు. ప్రస్తుతం నిత్యా మీనన్ గోల్డెన్ వీసా సినిమాలో నటిస్తుంది. దీనితో పాటు పాండిరాజ్ డైరెక్షన్ లో విజయ్ సేతుపతి లీడ్ రోల్ లో వస్తున్న సినిమాలో కూడా నిత్యా స్క్రీన్ షేర్ చేసుకుంటుంది.

## సినీ వాయిస్

# సూర్యకు జోడీగా 'సీతారామం' బ్యూటీ



'కంగువ' కోసం కాస్త ఎక్కువ సమయమే తీసుకున్న కోలీవుడ్ స్టార్ హీరో సూర్య.. ఇప్పుడు బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించడానికి రెడీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. Suriya45 అనే వర్కింగ్ టైటిల్ తో ఇటీవలే ఈ ప్రాజెక్ట్ ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయి. అతి త్వరలోనే సెట్స్ మీదకు తీసుకెళ్లాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకి సంబంధించి ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతున్నాయి. Suriya45 అనేది భక్తిరసంతో కూడిన ఒక డివోషనల్ ఫాంటసీ ఎంటర్‌టైనర్ గా రూపొందనుందనే టాక్ వినిపిస్తోంది. ఈ మధ్య కాలంలో ఇండియన్ సినిమాలో భక్తిరస చిత్రాలకు ప్రేక్షకాదరణ లభిస్తోంది. పురాణాలు, ఇతిహాసాలు, దేవుళ్ళు, దేవతలు.. కథాంశాలతో తెరకెక్కిన చిత్రాలు భాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నాయి. RJ బాలాజీ ఇంతకముందు తన స్వీయ దర్శకత్వంలో 'అమ్మోరు తల్లి' అనే డివోషనల్ ఫాంటసీ కామెడీ చిత్రాన్ని రూపొం దించారు. ఈ క్రమంలో ఇప్పుడు సూర్యతో కలిసి భక్తి మార్గంలో ఓ ఫాంటసీ కథను చెప్పబోతున్నట్లు తెలు స్తోంది. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ చిత్రంలో నటించే కథానాయికల గురించి కూడా కొన్ని వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇందులో సూర్యకు జోడీగా ఇద్దరు హీరోయిన్లు నటిస్తారని అంటున్నారు. 'సీతారామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్, 'సప్త సాగరాలు దాటి' ఫేమ్ రుక్మిణి వసంత్ లతో మేకర్స్ చర్చలు జరుపుతున్నారని తమిళ వర్గాలు పేర్కొన్నాయి. కశ్మీరా పర్దేశి కీలక పాత్రలో కనిపించనుందని అంటున్నారు. ఇక ఈ సినిమాకి 'కరుప్పు' 'హింట్' అనే టైటిల్స్ పరిశీలిస్తున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. రేడియో జాకీగా కెరీర్‌ను ప్రారంభించిన బాలాజీ.. నటుడుగా, గాయకుడుగా, దర్శకుడిగా మల్టీ టాలెంటెడ్ అనిపించుకున్నాడు. ఆయన దర్శకత్వం వహించిన 'అమ్మోరు తల్లి', 'వీట్ల విశేషం' సినిమాలు మంచి విజయం సాధించాయి. దీంతో మూడో చిత్రానికే ఏకంగా స్టార్ హీరో సూర్యని డైరెక్ట్ చేసే ఛాన్స్ కొట్టేశాడు. Suriya45 చిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. ఆర్జే బాలాజీ దాదాపు ఏడాదికి పైగా సూర్య 45వ సినిమా స్క్రిప్ట్ మీద వర్క్ చేసినట్లుగా చిత్ర బృందం చెబుతోంది. 120 రోజుల్లో షూటింగ్ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. నవంబర్‌లో సెట్స్ పైకి తీసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2025 సెకండాఫ్ లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. త్వరలోనే ప్రధాన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ వెల్లడించనున్నారు. మరి కమెడియన్ తో కలిసి సూర్య చేయబోతున్న ఈ డివోషనల్ ఫాంటసీ ప్రయోగం ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి. ఇదిలా ఉంటే సూర్య నటించిన 'కంగువ' సినిమా నవంబర్ 14న ప్రపంచ వ్యాప్తంగా పది భాషల్లో భారీ స్థాయిలో విడుదల కానుంది. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దిశా పటానీ హీరోయిన్ గా నటించింది.


# 350 మందికి హీరో రోజు అన్నదానం!



టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఉన్న కొద్ది మంది ట్యాలెంటెడ్ నటుల్లో అతడు ఒకరు. సినిమాటోగ్రాఫర్ ఛోటాకే నాయుడు మేన ల్లుడు అయినా ఇండస్ట్రీలో తన ట్యాలెంట్ తోనే ఎదిగాడు. ఇప్పటికే చాలా సినిమాలు చేసాడు. నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నాడు. తెలుగుతో పాటు తమిళ్ లోనూ చాలా సినిమాలు చేసాడు. ధనుష్ లాంటి స్టార్ హీరోతోనూ కలిసి పనిచేస్తున్నాడు. నటుడిగా అతడె ప్పుడు ఖాళీగా లేడు. ఏదో సినిమాతో బిజీగానే ఉంటున్నాడు. అలాగే అతడు సక్సెస్ ఫుల్ గా 'వివాహ భోజనంబు' అనే రెస్టారెంట్ ని కూడా నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. మొత్తం ఏడు రెస్టారెంట్ లు ఉన్నాయి. అయితే ఈ రెస్టారెంట్ లు కేవలం తనకు డబ్బు తెచ్చిపెట్టడానికి మాత్రమే కాదు..ఆకలితో అలమటించే అన్నార్తుల ఆకలి తీర్చడానికి అని కూడా సందీప్ కిషన్ రుజువు చేస్తున్నాడు. అన్నదానంతో తన ఉదారతను చాటుతున్నాడు. ఆకలితో ఉన్నవారికి తన ఏడు రెస్టారెంట్స్ నుంచి ప్రతిరోజు 350 మందికి ఫ్రీగా ఫుడ్ పెట్టడం జరుగుతుంది. తాజాగా సందీప్ కిషన్ ఈ విషయమై 'ఎక్స్' వేదికగా ఒక పోస్టు పెట్టారు.

### ట్రాక్టర్ బైకు ఢీకొని

# యువకుడు మృతి






**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ట్రాక్టర్ ఢీకొనే యువకుడు మృతి చెందిన సంఘటనపై రాయవరం ఎస్సై పి బుజ్జిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక విలేకరలుకు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పసలపూడి గ్రామానికి చెందిన మట్ట గంగాజలం చిన్న మనవడు చిటికెన బాలసుబ్రమణ్యం (21) వైయస్సార్ కాలనీలో నివాసం ఉంటున్నారు. బాలసుబ్రమణ్యం వెల్డింగ్ పనులు చేస్తూ జీవన సాగిస్తున్నాడు. మంగళవారం తెల్లవారుజామున 3గంటలకు రామచంద్రపురం వెళ్లి టిఫిన్ తిని తిరిగి ఇంటికి చేరుకునే క్రమంలో వెదురుపాక నుంచి పేడలోడుతో వెళుతున్న ఏపీ05ఏకే 6267 నెంబర్ గల ట్రాక్టర్ డ్రైవర్ స్పీడుగా అజాగ్రత్తగా నడిపి ఏపీ 39బిబి 5037 గల ద్విచక్ర వాహనంపై వస్తూ ఉండగా పసలపూడి దేవి సెంటర్ వద్ద ఎదురుగా ఢీకొట్టడంతో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించక తీవ్ర గాయాలతో బాలసుబ్రహ్మణ్యం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడు అవివాహితుడు కాగా మృతుడికి తల్లితోపాటు సోదరుడు ఉన్నారు. దీనిపై రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ నుండి వచ్చిన డెత్ ఇంటిమేషన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బుజ్జిబాబు తెలిపారు.

# గోవులకు ఆకలి తీర్చేదేవారు?

## కాకినాడ మున్సిపల్ కమిషనర్ గారు గోవులపై కనికరం చూపరూ !

**కాకినాడ విశ్వం వాయిస్ న్యూస్ :** గోవులను పవిత్ర గోమాతలాగా పూజించే భరతమాత గడ్డపై ఆకలి తీర్చలేకపోతున్నారు.గోవులను రక్షించడానికి ఎన్నో చట్టాలు వున్నా అవి పటించుకోము, పాటించలేము.కాని గోవులు మీద ప్రేమ అంతా పబ్లిసిటీ కోసమో,రాజకీయ ప్రయోజనాలు కోసమో తప్ప ప్రశ్నించే వారు వుండరు. కాకినాడ సిటీ,రూరల్ మెయిన్ రోడ్ మధ్యలో అనేక గోవులు, గేదెలు,ఎద్దులను వాటి యజమానులు గాలికి వదిలేయటం తప్ప సరైన సదుపాయాలు లేకుండా వాటిని చూస్తున్నారు. అయితే వాటినుండి వచ్చే పాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు కాని, కడుపునిండా ఆహారం పెట్టలేక పోతున్నారు.అవి ఆకలికి తట్టుకోలేక సర్పవరం జంక్షన్ సంత మార్కెట్ రోడ్ నందు ఆకలితో ప్లాస్టిక్ సంచులను,పేపర్,రబ్బర్ వంటి వాటిని తింటున్నాయి.వాటిని తిని అనారోగ్యం చెంది శనిపోయిన పరిస్థితి కూడా వుంది వుంది.తక్షణమే కాకినాడ మున్సిపల్ కమిషనర్ గోవులు యొక్క యజమానులుపై చర్యలు తీసుకొని వాటిని సురక్షత ప్రాంతంలో ఉంచేలా, సరైన ఆహారం అందేలా చూడాలని అదేశాలు ఇవ్వాలి.లేని పక్షంలో గోవులు యజమానులుపై జంతు సంరక్షణ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని



ప్రజలు కోరుతున్నారు.కాకినాడ మున్సిపల్ మరియు రూరల్ ప్రాంతంలో ఎక్కడ చూసిన మెయిన్ రోడ్లు మధ్యలో గోవులు,గేదెలు ఉండటంతో ప్రయాణికులు కు ఇబ్బందులు పడుతున్నారని వాపో తున్నారు.అదే మార్గంలో ఎంతోమంది ప్రయాణం చేసినా నాకెందులే వదిలేస్తున్నారే తప్ప కనీసం గోవులపై జాలి చూపడం లేదనే వాదన వుంది.వెంటనే కాకినాడ మున్సిపల్ కమిషనర్ స్పందించి తగు చర్యలు తీయనుకోవాలని ప్రజాభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో పర్యటించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**విజయనగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గుర్ల మండల కేంద్రంలో డయేరియా ప్రబలి పలువురి మృతికి దారితీసిన ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విచారణ అధికారి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం జిల్లాలో పర్యటించారు. కలెక్టర్ కార్యాలయంలో ముందుగా జిల్లా కలెక్టర్ డా. బి.ఆర్.అంబేద్కర్, ఇతర



జిల్లా అధికారులతో మాట్లాడి తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలు, ఆ గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు, డయేరియా బాధితులకు అందించిన వైద్య సహాయం తదితర అంశాలపై సమగ్రంగా సమాచారం సేకరించారు.

ముఖ్యంగా పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, వైద్య ఆరోగ్యశాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో యీ ఘటన జరిగిన వెంటనే చేపట్టిన చర్యలపై ఆరా తీశారు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
కెరీర్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

# తంత, తన్నించుకుంట

## ఈ ఊర్లు పై భలే జోకులు

ఈ రెండు ఊర్లు భద్రాచలంలో ఉన్నాయి ఈ ఊర్లు పై భలే జోకులు ఉంటాయి తంత, తన్నించుకుంట ఈ ఊర్లు మధ్య ప్రయాణం, ఎలావుంటుందో ఉహించుకుని నవ్వుకుందాం. తంతానికి ఒక టికెట్ ఇవ్వండి. తన్నించుకుంటానికి రెండు ఇవ్వండి. సార్ చిల్లర ఇవ్వలేదు. తంతానికి వెళ్ళేవాడికే ఇవ్వలేదు.నువ్వు తన్నిం చుకుంటానికి కదా! చివరిదాకా వస్తావు కదా! కంగారుపడకు. వెనుకసీట్లో అయన : ఏరాబ్బాయి! ఈ మధ్య తంతానికి రావట్లేదు. లేదు బాబాయ్! తన్నించు కుంటానికి వెళ్లిపోతున్నా బాబాయ్. అక్కడ ఆర్డర్లు వస్తున్నాయి. సరేరా! తన్నించు కుంటా అలవాటు అయిపోయి, తంత మాటే మరిచిపోయావు,

ఇంతలోడ్రైవర్ : తంతానికి ఎవరైనా వున్నారా? కండక్టర్ : ఒక్కరే తంతానికి, అందరు తన్నించుకుంటానికే. బాబూ తన్నించు కుంటానికి అందరు టికెట్లు చేత్తో పట్టుకోండి. అప్పుడే మెలుకువ వచ్చిన పాసింజర్ : తంతానికి దిగాలి ఇప్పుడు ఎలా? కండెక్టర్ విసుగ్గా : ఇంకో ఇరవై ఇచ్చి తన్నించు కుంటానికి దిగు బస్ దిగుతూ బాబాయ్ పిన్నిని తీసుకుని ఒకసారి తన్నించుకుంటానికి రండి.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmangarueedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099956647, Printed at Kumar Publications, H.No 9-125, Indiamma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com